


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 350 | కర్నూలు | బుధవారం జనవరి 21 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి

పలు సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు

క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పై ఐబీఎం సీఈవోతో చర్చ

మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు

యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ




అమరావతి,జనవరి20 (శ్రీచక్ర) : స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు బిజీగా ఉన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొన్నారు. దావోస్‌లో చంద్రబాబు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. గతంలో తనతో ఉన్న ఉన్న పరిచయాలతో ఆయన పలు కంపెనీల ప్రతినిధులతో వెంటవెంటనే చర్చలు మొదలు పెట్టారు. పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సంస్థల అధినేతలతో భేటీ వరుస భేటీలు అయ్యారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్విండ్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలం గా స్పందించారు. కృత్రిమ మేధ (ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు. ఇకపోతే యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇకపోతే వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రామికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య బ్రేక్ ఫాస్ట్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏవో, కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ సహా పలు విదేశీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి-ఏపీ సానుకూలతలపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇంధనం, డిజిటల్ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులపై నెలకొన్న అవకాశాలపై చర్చ చేపట్టారు. లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు సంబంధించి అవకాశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు, విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సాధించిన పెట్టుబడులను సీఎం వివరించారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ అంశాలపై దృష్టిపెట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తల దగ్గరకు స్వయంగా వెళ్లిన సీఎం చంద్రబాబు.. వారిని ఆత్మీయంగా పలకరించారు.

# విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్

ఎవల్యూషన్ సినర్జిటిక్ సంస్థతో లోకేశ్ చర్చలు



అమరావతి,జనవరి20 (శ్రీచక్ర) విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్ ట్రాక్టర్స్ పైలట్ వాహనాలను తయారు చేసి వినియోగించాలని కాంప్లెక్ట్ వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్ అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఏట సంస్థను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. స్పెయిన్‌కు చెందిన ఎవల్యూషన్ సినర్జిటిక్ ఆటోమోటివ్ ఎస్ఎల్ సంస్థ ఎండీ జోన్ మెల్లాడోతో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏపీ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, జీరో-ఎమిషన్ వెహికల్స్ (జడ్‌ఈవీ) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వాములను బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉంది. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కులు, పోర్టులు, ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తూ ఏపీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయబోతోంది. ఏపీ పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్/హైడ్రోజన్ ఆఫ్ రోడ్ వాహనాల కోసం కో-పైలట్‌ను అభివృద్ధి చేసి, రీడిజైన్, ఆప్టిమైజేషన్‌కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్ బెడ్‌లు, అనుమతులను ఏపీ ప్రభుత్వం అందిస్తుంది. ఏపీ ప్రారంభ దశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ప్రొటో టైప్ అభివృద్ధికి, ఇంజినీర్ల శిక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్ లేదా అడమిక్ క్యాంపస్‌లో చిన్న ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తుందని తెలిపారు.

# కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి: మోడీ



ఢిల్లీ: (శ్రీచక్ర) బిజెపిలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగా ఉంటాయని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. బిజెపిలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఢిల్లీలో మోడీ ప్రసంగించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడైన నితిన్ నబీన్ కు అభినందనలు తెలియజేశారు. కార్యకర్త కేంద్రంగా బిజెపి సిద్ధాంతాలు ఉంటాయని, దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేస్తున్నాయని అన్నారు. గతంలో కేంద్ర హోం మంత్రి, అద్వానీ, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించామని, అందరి కృషితోనే వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని, గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని మోడీ కొనియాడారు. బిజెపి కార్యకర్తను అనిపించకోవడమే తనకు అసలైన గర్వకారణమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిజెపి ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి.. పార్టీ కోసం కృషి చేయాలి అని సూచించారు. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపు చ్చుకోవాలి.. అనుసరించాలని, రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలని మోడీ పేర్కొన్నారు.

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షలు




అమరావతి,జనవరి20(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి పరీక్షల తుది షెడ్యూల్ విడుదల అయింది. గతంలో ఇచ్చిన టెంటేటివ్ షెడ్యూల్‌నే ఫైనల్ షెడ్యూల్‌గా ఖరారు చేస్తూ పరీక్షా విభాగం మంగళవారం పాఠశాలలకు సమాచారం ఇచ్చింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు.పదవతరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా ఉంది. మార్చి 16వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్.,మార్చి 18వ తేదీన సెకండ్ లాంగ్వేజ్.,మార్చి 20వ తేదీన ఇంగ్లీషు.,మార్చి 23వ గణితం.,మార్చి 25వ తేదీన ఫిజికల్ సైన్స్.,మార్చి 28వ తేదీన బయోలాజికల్ సైన్స్.మార్చి 31వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు.

# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ

అధికారులకు మంత్రి నాదెండ్ల ఆదేశం

విజయవాడ,జనవరి20(శ్రీచక్ర) :ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. అదే రోజు సాయంత్రానికి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని.. రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని.. అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. 'రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.



# సినిమా టిక్కెట్ రేట్లు పెంపుదలపై హైకోర్టు ఆగ్రహం

హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆనంద్‌కు నోటీసులు

హైదరాబాద్,జనవరి2(శ్రీచక్ర ):సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది.

# ట్రాఫిక్ క్లియర్‌లో ప్రత్యేక శ్రద్ధ

కానిస్టేబుల్ జయశాంతికి హోంమంత్రి అభినందన



అమరావతి,జనవరి20(శ్రీచక్ర) మహిళా కానిస్టేబుల్ జయశాంతికి ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో గత శనివారం భారీ ట్రాఫిక్ జామ్ అవ్వగా.. దానిని కానిస్టేబుల్ జయశాంతి క్లియర్ చేశారు. ఈ వ్యవహారంపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. ఆమెకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. జయశాంతి లాంటి పోలీసుల వల్ల ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని మంత్రి అనిత తెలిపారు. జయశాంతి కుటుంబం యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు అనిత. ఈ క్రమంలో తాను హోంమంత్రిని కలుస్తానని జయశాంతి చెప్పారు. త్వరలోనే కలుద్దామని హోం మంత్రి చెప్పారు. ఈ సంఘటన మహిళా పోలీసుల సాహసాన్ని, విధి నిర్వహణలో వారి పాత్రను ప్రదర్శించే ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. సామర్లకోట వద్ద ఓ లారీ సాంకేతిక సమస్య కారణంగా రైల్వే గేట్ సమీపంలో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు ఐదారు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

# బీజేపీ నూతన అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవం..

అతి పిన్న వయస్కుడిగా రికార్డు




న్యూఢిల్లీ, జనవరి 20(శ్రీచక్ర) : భారతీయ జనతా పార్టీ(బీజేపీ) జాతీయ అధ్యక్షుడిగా బిహార్ నేత నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 45 ఏళ్ల వయసులో ఈ పదవిని స్వీకరించిన ఆయన బీజేపీ చరిత్రలో అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ఆయన పార్టీకి 12వ జాతీయ అధ్యక్షుడు.నితిన్ నబీన్ 1980లో జన్మించారు(బీజేపీ స్థాపన సంవత్సరం). బిహార్‌లో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. గతంలో బిహార్ మంత్రివర్గంలో పలు శాఖలు నిర్వహించారు. ఇప్పటివరకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న నితిన్ నబీన్ సిన్హా ఎన్నిక కావడం లాంఛనప్రాయమైంది. 45 ఏళ్ల చరిత్ర గల బీజేపీకి తొలిసారిగా పార్టీ కంటే పిన్న వయస్కుడైన నితిన్ నబీన్ తొలిసారి అధ్యక్షుడయ్యారు. పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడ్ని ప్రధాని నరేంద్రమోదీ పూలమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.కాగా.. పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, హర్దీప్‌సింగ్ పురి, కిరణ్ రిజుజు తదితరులు.. నితిన్ నబీన్‌కు మద్దతుగా నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. పార్టీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎంపీ డా కె.లక్ష్మణ్‌కు ఈ నామినేషన్ పత్రాలను సమర్పించారు.వివిధ రాష్ట్రాల పార్టీ అధ్యక్షుల నేతృత్వంలో పార్టీ ముఖ్య నేతలు నితిన్ నబీన్‌కు మద్దతుగా నామినేషన్లను దాఖలు చేయగా మొత్తం 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. బరిలో ఒక్కరే ఉండటంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ ఉదయం (మంగళవారం) ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ముఖ్య నేతల సమక్షంలో ప్రధాని నరేంద్ర మోదీ, రిటర్నింగ్ ఆఫీసర్ కె.లక్ష్మణ్‌తో కలిసి బీజేపీ నూతన అధ్యక్షుడి పేరును ప్రకటించారు

# సంపాదకీయం

## ఇస్రోకు ఏమైంది....

ఇస్రో ఎంతో విలువైనదిగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ ఇప్పుడు వరుస వైఫల్యాలను ఎదుర్కొంది.ఇస్రో వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) జనవరి 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా మొత్తం 16 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపే ప్రయోగాన్ని నిర్వహించింది. వీటిలో ఈఓఎస్-ఎన్1 ఉపగ్రహం కూడా ఉంది.కానీ, రాకెట్ పనితీరులో ఒక లోపం తలెత్తిందని ఇస్రో తెలిపింది. రాకెట్ వెళ్లాల్సిన మార్గం నుంచి పక్కకు తప్పుకుందని వెల్లడించిన ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని చెప్పారు.కిందటేడాది మే నెలలో ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ61 ప్రాజెక్టు కూడా విఫలమైంది. దీంతో పీఎస్ఎల్వీ రాకెట్లకు ఇది వరుసగా రెండో వైఫల్యమని నిపుణులు భావిస్తున్నారు.ఇస్రో ఇప్పటివరకు పీఎస్ఎల్వీ రాకెట్లతో 63 మిషన్లు పూర్తి చేసింది. చంద్రయాన్-1, మంగళ్‌యాన్ (మార్స్ ఆర్బిటర్ మిషన్), సూర్యుడిని పరిశోధించే ఆదిత్య ఎల్-1 వంటి కీలక మిషన్లలో ఇస్రో పీఎస్ఎల్వీ రాకెట్లనే ఉపయోగించింది. 2017లో ఒకే మిషన్‌లో 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి ప్రపంచ రికార్డు సృష్టించింది.ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ61మిషన్ 2025 మే 18న విఫలమైంది. ఇస్రో చరిత్రలో దీన్ని అత్యంత అరుదైన వైఫల్యాల్లో ఒకటిగా పరిగణిస్తారు. దాదాపు 8 నెలల విరామం తర్వాత, ఇప్పుడు (జనవరి 12) పీఎస్ఎల్వీ రాకెట్ మరోసారి గమ్యాన్ని చేరుకోలేకపోయింది.కానీ, ఈ సమస్య ఇక్కడితోనే ముగియదని మొహాలీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వి. వెంకటేశ్వరన్ అన్నారు.కిందటేడాది మే నెలలో చేపట్టిన సీ61 ప్రయోగం ఎందుకు విఫలమైందో ఇప్పటికీ స్పష్టమైన కారణాలు తెలియరాలేదు'మామూలుగా ఏ రాకెట్ ప్రయోగం జరిగినా, అది విజయవంతమైనా లేదా విఫలమైనా దాని పనితీరుపై లోతైన విశ్లేషణ జరుగుతుంది. గతంలో ఏదైనా ప్రాజెక్టు విఫలమైతే దానిపై ఇచ్చే 'ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్ట్' చాలా పారదర్శకంగా ఉండేది.పీఎస్ఎల్వీ-సీ61 ప్రాజెక్టుకు సంబంధించిన ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్టును ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపారు. కానీ, ఇప్పటికీ దాన్ని బహిరంగంగా విడుదల చేయలేదు. ఆ ప్రయోగం ఎందుకు విఫలమైందో అసలు కారణాలు ఇప్పటికీ ప్రజలకు తెలియడం లేదుభారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ ఇన్-స్పేస్ రాబోయే పదేళ్ల కోసం ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.'ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2033 నాటికి భారత్ వాటాను 8 శాతానికి పెంచడం. తద్వారా భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 44 బిలియన్ డాలర్లకు చేర్చడమే మా లక్ష్యం' అని తన భవిష్యత్ ప్రణాళికల్లో ఇన్ -స్పేస్ పేర్కొంది.ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2023 నాటికి భారత్ వాటా 2 శాతంగా ఉందని, భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఇన్-స్పేస్ వెల్లడించింది.ప్రభుత్వ మద్దతు బలంగా ఉండటం, సాంకేతిక అభివృద్ధి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్) అభిప్రాయపడింది.'అంతర్జాతీయ మార్కెట్‌ను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో ఇస్రో గర్వంగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ రెండుసార్లు విఫలం కావడం ఇస్రోకు ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్‌లో పీఎస్ఎల్వీ రాకెట్ విశ్వసనీయత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది' అనే అభిప్రాయం బలపడుతోంది. పీఎస్ఎల్వీకి ఇప్పుడు తగిలిన ఎదురుదెబ్బల నుంచి పాఠాలు నేర్చుకొని తర్వాతి ప్రయోగాలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని వార్తా ఏజెన్సీ ఏఎన్ఐతో శాస్త్రవేత్త సువేందు పట్నాయక్ అన్నారు.'రైలు బోగీలు ఒకదానితోఒకటి ఎలా అనుసంధానమై ఉంటాయో, అలా పీఎస్ఎల్వీ కూడా 4 రాకెట్ల కలయిక. ప్రయోగించడానికి రాకెట్ సిద్ధంగా ఉన్నప్పుడు, కింద నుంచి పైకి వరుసగా పీఎస్1, పీఎస్2, పీఎస్3, పీఎస్4 అనే నాలుగు విభాగాలు అనుసంధానమై ఉంటాయి. ఇందులో పీఎస్1, పీఎస్3లలో ఘన ఇంధనం ఉంటుంది. మిగతా రెండింటిలో ద్రవరూప ఇంధనం నింపుతారు' అని ఆయన వివరించారు.'పీఎస్1లో ఉండే ఘనరూప ఇంధన రాకెట్, భూమి నుంచి గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పైకి లేవడానికి కావాల్సిన ప్రొపల్షన్‌ను అందిస్తుంది. ఈ దశలో నిశ్చల స్థితిలో ఉన్న రాకెట్ థ్రస్ట్‌ను అందుకొని పైకి కదులుతుంది. అయితే ఈ దశలో భూమి నుంచి కొన్ని కిలోమీటర్ల ఎత్తు వరకే రాకెట్ ఎగరగలదు' అని ఆయన వివరించారు.'పీఎస్2లో ద్రవ ఇంధనం ఉంటుంది. రాకెట్ ఏ దిశలో వెళ్లాలనే అంశాన్ని ఇది నిర్ణయిస్తుంది. అలాగే, రాకెట్ ఏ కక్ష్యలోకి వెళ్లాలో కూడా ఈ దశలోనే ఖరారవుతుంది.దీని తర్వాత మూడో దశలో మళ్లీ ఘన ఇంధనాన్ని ఉపయోగించుకొని అంతరిక్షంలో రాకెట్ మరింత ఎత్తుకు వెళుతుంది.చివరిదైన నాలుగో దశలో ద్రవ ఇంధనం ఉంటుంది. ఇది ఉపగ్రహాలను వాటి నిర్దేశిత కక్ష్యలో కచ్చితంగా ప్రవేశపెట్టేలా చేస్తుంది' అని వెంకటేశ్వరన్ తెలిపారు.పీఎస్ఎల్వీ-సీ62 ప్రాజెక్టులో రాకెట్ మూడో దశ వరకు అనుకున్న విధంగానే ముందుకు సాగిందని వెంకటేశ్వరన్ చెప్పారు.

# ఏపీజేఎఫ్ సి.బెళగల్ మండలం నూతన కమిటీ ఎన్నిక

### హాజరైన రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు హాజరైన మండలస్థాయి అధికారులు







కర్నూలు, జనవరి (శ్రీచక్ర): మండలంలోని మహిళా భవన్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం యూనియన్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఈ మండల కమిటీ సమావేశానికి ఏపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా జిల్లా అక్రిటేషన్ కమిటీ మెంబర్ కే హరినాథరెడ్డి ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి రామకృష్ణ, ఏపీ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే మధు సుధాకర్ ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ ఎన్ ప్రసాద్ ఏపీ జె ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సి. సుదర్శన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మధు సుధాకర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఉన్న విలేకరులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గూర్చి మరియు విలేకరుల పట్ల నాయకులు గాని అధికారులు గాని అనుసరిస్తున్న విధానాలను పలు సందర్భాల్లో విలేకరులకు జరుగుతున్న అవమానాలను గూర్చి మాట్లాడుతూపలు సూచనలు చేశారు. అలాగే విలేకరులు ప్రతి గ్రామం నుండి వార్తల ను సేకరించి ఆ వార్తలను ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేయడమే విలేకరి యొక్క విధి. ముఖ్యంగా ప్రజా సమస్యలను ముందుకు తీసుకోవడం అలాగే రాసినటువంటి వార్తలు వలన విలేఖరికి వచ్చే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. ఇ న్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న విలేకరులకు ప్రభుత్వాలుసరైన ఆదరణ భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. దీనంతటికీ ముఖ్య కారణం జర్న లిస్టుల యూనియన్లు సరిగ్గా పనిచేయకపోవడమే ఒక కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా సి. బెలగల్ మండలంలో గత 15 సంవత్సరముల నుండి ఇంతవరకు ఏ జర్నలిస్టు యూనియన్ కమిటీలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం. ఈరోజు ఏపీజేఎఫ్ మండల కమిటీ ఏర్పాటు అవడం మంచి శుభ సూచకం. ఇందులో గమనించవలసిన విషయం ఏమిటంటే ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ కేవలం అక్రిడేషన్ కార్డు ఉన్నవాళ్లు మాత్రమే జర్నలిస్ట్ అని తప్పుడు సంకేతం ప్రజలలోకి తీసుకెళుతున్నారు కానీ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ప్రామాణికం కాదని అక్రిడేషన్ కార్డు కేవలం బస్సు పాసులకు మాత్రమే ఉపయోగపడుతుందని దానివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఒక యాజమాన్య సంస్థ (పత్రిక సంస్థ) ఐడి కార్డు ఉన్నవారు అందరూ జర్నలిస్టులే అని తెలిపారు. కొందరు అవకాశవాదులు అక్రిడేషన్ కార్డును అడ్డుపెట్టుకొని మిగతావాళ్లు విలేకరులు కాదు అని తప్పుడు సమాచారం ప్రజలకు చేర వేరుస్తున్నారన్నారు. అలాగే డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి మాట్లాడుతూ సిబెలగల మండల జర్నలిస్టులో అధికారులతో సఖ్యతగా మెలుగుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుకు సాగుతున్నారని ఆయా గ్రామాలలో ఉండే ప్రజాసమస్యలను వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీసుకుపోవడంలో ముందుంటారనికొనియాడారు. ఏపీజేఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్థానిక ఎస్సై యు వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ మీడియా మిత్రులు వార్తలను తీసుకున్న తర్వాతే వార్తలను రాయాలని నిజాలను నిక్కచ్చిగా వార్తల రూపంలో ప్రజలకు తెలియజేయాలని నూతన కమిటీ సభ్యులకు తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల లోపాలను గుర్తించి ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ముందుకు సాగాలని రాబోయే రోజుల్లో ఏపీజేఎఫ్ మండల కమిటీ మరింత ముందుకు సాగే మండలంలో పనిచేయుచున్న విలేకరులందరూ ఐక్యంగా ఉంటూ విజయ తీరాలని అందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఏపీజేఎఫ్ మండల కమిటీ జర్నలిస్టులకు సన్మానం చేశారు. ఏపీజేఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా పి నాగరత్నం, అధ్యక్షుడిగా ఎం . వెంకప్ప ఉపాధ్యక్షుడిగా మల్లె పోగుయువరాజు ఏ అశోక్ కుమార్ ఏపీజేఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా బండారి బడే సావు ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ సెక్రెటరీ ఎస్ మాణిక్యం సి.రంగన్న కోశాధికారి యు నర్సింహులు సహాయకార దర్శి ఎం మహేష్ పి దస్తగిరి యు మదిలేటి ఎస్ జాను నూతన కమిటీకి పూలమాలలు వేసి దు శ్శాలు వాళ్ళతో సత్కరించారు.

# గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

### వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు యస్వీ మోహన్ రెడ్డి





మంత్రాలయం , జనవరి 20,(శ్రీచక్ర) : మంత్రాలయం నియోజకవర్గంలో వైకాపా , నాయకులు కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ ముఖ్యమంత్రి , వైకాపా పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్వీ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ సంస్థాగత కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి 17 కమిటీలను ఏర్పాటు చేసి కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి సంతకాలతో కూడిన గుర్తింపు కార్డులను అందిస్తామని , గుర్తింపు కార్డు పొందిన ప్రతి కార్యకర్త వివరాలు ,వారి పనితీరును జగన్ మోహన్ రెడ్డి నేరుగా పరిశీలిస్తారన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్తలు అన్ని అనుబంధ కమిటీల్లో, గ్రామ కమిటీల్లో చురుగ్గా పాల్గొని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ అధికారంలో వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.. మంత్రాలయం నియోజకవర్గంలో కోసిగి, కౌతాళం పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల్లో కొందరు అధికారులు వైఎస్ఆర్సీపీ నేతలను భయాందోళనకు గురి చేస్తూ వారికి పనులు చేయకుండా అడ్డుకోవడం మంచికాదన్నారు. అలాంటివారు పనితీరు మార్చుకోవాలని సూచించారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తో ఫోటో దిగేందుకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి జిల్లా అధ్యక్షులు యస్వీ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో మన నాయకులు కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఈ సమావేశంలో ఈ స్థాయిలో రావడమంటే మా కుటుంబం మీద ఉన్న అభిమానమే , రాబోయే రోజుల్లో మీ అందరికీ మంచి గుర్తింపు లభిస్తుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మంత్రాలయం వైకాపా మండలాధ్యక్షులు భీంరెడ్డి , ఇన్చార్జ్ , విశ్వనాథ్ రెడ్డి , నాలుగు మండలాల కన్వీనర్లు, అధ్యక్షులు, నాయకులు, జెడ్పీటీసీ ఎంపీటీసీలు సర్పంచులు,వివిధ స్థాయి అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 3.53 కోట్లు



మంత్రాలయం, జనవరి 20, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం జనవరి నెలకు సంబంధించిన 20 రోజుల హుండీ ఆదాయం రూ. 3,53,54, 465లు సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాస్ రావు మంగళవారం వెల్లడించారు. 32 గ్రాముల బంగారం , 1278 గ్రాముల వెండి ని భక్తులు కానుకులుగా హుండీ లో సమర్పించుకున్నారని, హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిందని మేనేజర్ ఎస్కే శ్రీనివాస్ రావు తెలిపారు.

## ఎమ్మిగనూరు పట్టణంలో మెడికల్ ఏజెన్సీలు,ఆర్ఎంపీ డాక్టర్లు దందా,




ఎమ్మిగనూర్, జనవరి, 20 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలో ని నెలకొన్న మెడికల్ షాప్ ఏజెన్సీలూ, ఆర్ఎంపీ డాక్టర్ల దందాను అరికట్టాలని డాక్టర్ రేఫర్ రషీద్ లేకుండా మందులు అమ్ముతున్న ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న మెడికల్ షాప్ యాజమాన్యం పై, మరియు ఆర్ఎంపీ డాక్టర్ లపై కేసులు నమోదు చేయాలనీ అదేవిధంగా విద్యార్హత లేని మెడికల్ ఏజెన్సీలు నిర్వహిస్తున్న ఆర్. ఎం. పి డాక్టర్లు ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతు లక్షలకు లక్షలు సంపాదిస్తూ, ప్రజలే అమాయకులను అనుకొని లక్షలు, లక్షలు దండుకుంటున్న మెడికల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లపై, మరియు మెడికల్ షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకొని, తక్షణమే షాపులను సీజ్ చేయాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయండి






వరదయ్యపాలెం జనవరి 20(శ్రీ చక్ర): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు.మంగళ వారం ఉదయం సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సమావేశం స్థానిక సి.హెచ్.సి లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని,అన్నీరకాలమందులుస్టాక్ ఉండాలని, వైద్యులు, సిబ్బంది, వసతులు కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహ పూర్వకంగా మెలిగి వారి జబ్బులు వీలైనంత త్వరగా నయం అయ్యేలా చూడాలని ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు.ఆసుపత్రిమొత్తంవ్యవస్థను అభివృద్ధి కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎక్కడైనా సమస్య ఉంటే పెద్దన్న పాత్ర పోషించి చక్కబెట్టాలని, తీరని సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు.అనంతరం ఆసుపత్రిలో కలియ తిరిగి వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, ఆపరేషన్ థియేటర్, మందులు స్టాక్ రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఆసుపత్రి లో పగిలి ఉన్న కిటికీ అద్దాలను బాగు చేయాలని అభివృద్ధి కమిటీకి, వైద్యశాల బాత్ రూమ్ లలో బ్లీచింగ్, పెనాయిల్ తో శుభ్రం చేసి క్లీన్ గా ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా సత్యవేడు డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఎమ్మెల్యే వద్దకు చేరుకొని తమ కళాశాల సమస్య పరిష్కారం కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

## జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరణ

సత్యవేడు,జనవరి 20(శ్రీచక్ర):ఈ నెల 22 న నాగలాపురం ఎంపీడీఓ కార్యాలయం లో తలపెట్టిన జాబ్ మేళా పోస్టర్లు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం సత్యవేడు లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ సంస్థలలో ఉపాధి చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్,ఎంపీడీఓ ఏ ఓ త్రివిక్రమ్, డివీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది,అధికారులు ప్రజాపతినిదులు కూటమి పారీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అ బి, వ హా న ం ల ం పాల్గొన్నారు.



## పెద్దకడబూరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

### నేర నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి





కర్నూలు, జనవరి 20 (శ్రీచక్ర): పెద్దకడబూరు పోలీసు స్టేషన్ ను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. కర్నూలు ఎస్పీతో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కోసిగి సర్కిల్ సిఐ మంజునాథ్ , పెద్ద కడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి ఉన్నారు. ×గోనెగండ్ల సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ? కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గోనెగండ్ల సర్కిల్ కార్యాలయాన్ని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గోనెగండ్ల సర్కిల్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతిపై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. కర్నూలు ఎస్పీతో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , గోనెగండ్ల సర్కిల్ సిఐ చంద్రబాబు నాయుడు ఉన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్








కర్నూలు, జనవరి 20(శ్రీచక్ర): నగరంలోని ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా నిషేధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరపాలక కార్యాలయం నుండి ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీ వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు చైతన్యం కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కౌన్సిల్ హాల్లో నమస్తే కార్యక్రమంలో భాగంగా మురుగునాళాలు, సెప్టిక్ ట్యాంకుల కార్మికులకు వ్యక్తిగత రక్షణ కిట్లను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిత్య జీవితంలో ఒక భాగమైందని, ఏ ఇంట్లో చూసినా ఇవి ఎక్కువగా కనబడుతున్నాయన్నారు. రీ సైక్లింగ్‌కు ఉపయోగపడని ప్లాస్టిక్ సంచులు అతిగా వాడి ఎక్కువగా పడేస్తున్నారన్నారు. దీంతో భవిష్యత్తులో చాలా ప్రమాదం సంభవిస్తుందని పర్యావరణ హితులు హెచ్చరిస్తున్నారన్నారు. ప్రమాదకరమైన రసాయనాలను ఫ్లెక్సీ తయారీలో వాడుతున్నారని... ముఖ్యంగా క్యాడ్మియం, సీసం వాడకం వల్ల అవి భూమిలో కరిగిపోవడంలేదని తెలిపారు. దీంతో జంతువులు తెలియక ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయన్నారు. ఏటా భారీ సంఖ్యలో పక్షులు, జీవులు ఈ ప్లాస్టిక్ బారిన పడి నశిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఎస్ఈ విష్ణుమూర్తి, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, కోఆర్డినేషన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.,

## ఆదిత్యుడే ఆదిదేవుడుడాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

### నందికొట్కూరు నందు ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





నందికొట్కూరు, జనవరి 20 (శ్రీచక్ర): సకల ప్రాణులలో జీవశక్తిని నింపే చైతన్య ప్రధాత సూర్యభగవానుడేనని, ప్రతి జీవరాశిలో సూర్యుని తేజస్సు ప్రవేశిస్తేనే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు మంగళవారం ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిరాజ, డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణంలో శ్రీరాముడు చేసిన ఆదిత్య ఉపాసన, సూర్యభగవానుని మహిమలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, అర్చకులు సురేశ్ స్కాలర్స్ పాఠశాల కరెస్పాండంట్ కాళ్ళూరి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, హేమలత జి.భాస్కర రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్, కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి,పుల్లారెడ్డి, రమణయ్య, రామిరెడ్డి, , రాముతో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అహింస, ధర్మం, నైతిక విలువలకు ప్రతీకగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణం:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, జనవరి 20 (శ్రీచక్ర): శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణం ద్వారా అహింస, ధర్మం, నైతిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డి.ఆర్.వో వెంకట నారాయణమ్మ తదితరులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వారి చిత్రపటానికి పూలమాల వేసి, భక్తి శ్రద్ధలతో స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తనను బలవంతంగా వివాహం చేసుకోవాలనుకున్న రాజు విష్ణువర్ధనుడి కోరికను నిరాకరించి, దానివల్ల జరిగే యుద్ధాన్ని, రక్తపాతాన్ని నివారించడం కోసం, తన ప్రజల గౌరవాన్ని కాపాడటం, అహింస, ధర్మం, సత్యం అనే ఉన్నత విలువల కోసం ఆమె అగ్నిప్రవేశం చేసి, ఆత్మార్పణ చేసిన మహానుభావురాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అని తెలిపారు. వాసవి మాత తన ఆత్మార్పణ ద్వారా అహింస, ధర్మం, మానవ గౌరవానికి ప్రతీకగా నిలిచిందని కలెక్టర్ కొనియాడారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి మాత అమ్మవారి ఆత్మార్పణ రోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఉద్యాన పంటల సాగు వైపు ప్రోత్సహించాలి

**5,000 హెక్టార్లలో డ్రిప్ ద్వారా ఉద్యాన పంటల సాగు జరగాలి**
**25% ఉల్లి రైతులను ఉద్యాన పంటల వైపు వెళ్లే లాగా ప్రోత్సహించాలి**
**ఈ క్రాప్ నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువు లోపు పూర్తిచేయాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**






కర్నూలు , జనవరి 20 (శ్రీచక్ర): జిల్లాలోని రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారుల తో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు నిరంతరం ఆదాయం వచ్చేలాగా అధికారుల సలహాలు, చర్యలు ఉండాలని ఆదేశించారు. ప్రతి పంట లోను రైతులకు అధిక దిగుబడి, లాభాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 25 శాతం ఉల్లి రైతులు ఉద్యాన పంటల వైపు వెళ్లే లాగా, ఉల్లి సాగు చేసే రైతుకు మంచి ఉల్లి విత్తనాలతో డిబ్లర్ సాగు చేసే లాగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ రైతులను ఉద్యాన పంటల వైపు వెళ్లేందుకు ప్రోత్సాహకాలు ఇస్తోందని, అందువల్ల రైతులు ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా వ్యవసాయ, అనుబంధ అధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రైతు మామిడి , డ్రాగన్ ఫ్రూట్ ,అవకాడో , జామ , సపోట తదితర పండ్ల పంటలు మరియు పూల పంటలు జాస్మిన్ , మారిగోల్డ్ , రోజా మరియు ఇతర ఖరీదైన పూలు పండించే వైపు వెళ్లే లాగా మరియు సగం పొలం వాతావరణం మరియు పొలం యొక్క పరీక్షల మేరకు వారికి అనుకూలమైన సాధారణ పంటల నిమిత్తం సాగు చేసేలాగా ప్రోత్సహించాలని కోరారు. నాచురల్ ఫార్మింగ్ కు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. 5 వేల హెక్టార్ల వ్యవసాయ భూమి ఉద్యాన పంటలకు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ప్రోత్సహించాలని ఆదేశించారు. మల్బరీ తోటలు పెంచడం ద్వారా పట్టు పరిశ్రమ అభివృద్ధి చెందేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎమ్మిగనూరు మరియు పత్తికొండలలో ఈ ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని రైతుల కు మండలాల వారీగా ఉన్న పొలాల విస్తీర్ణం ప్రకారము పట్టిక తయారు చేసి ఇవ్వవలసిందిగా ఆదేశించారు. ఆర్ఎస్కే సిబ్బంది డైలీ టార్గెట్ మేరకు ఈ క్రాప్ బుకింగ్ చేయాలని, ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావలసిందిగా ఆదేశించారు రాష్ట్ర ప్రభుత్వం రెండు మండలాలకు ఒక కోల్డ్ స్టోరేజ్ ని ఏర్పాటు చేస్తూ ఉన్నదని తెలిపారు. జిల్లాలో పాల ఉత్పత్తి , కోడిగుడ్ల ఉత్పత్తి , పశు సంపద (లైవ్ స్టాక్ ) గణనీయంగా పెరగాలని, అందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ వరలక్ష్మి,అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ హార్టికల్చర్ అధికారి మదన్మోహన్ గౌడ్ , మండల్ ఎక్సటెన్షన్ అధికారులు , జిల్లాలోని అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా జరగాలి

రీ సర్వే, మ్యుటేషన్, అన్ క్లెయిమ్డ్ భూముల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
ప్రతి మంగళవారం రెవెన్యూ పురోగతిపై సమీక్ష తప్పనిసరి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, జనవరి 20 (శ్రీచక్ర): జిల్లాలో కొన్ని గ్రామాల్లో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం పకడ్బందీగా జరగాలని, రీ సర్వే, మ్యుటేషన్, అన్ క్లెయిమ్డ్ భూముల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అంశాలపై ఆర్డిఓ లు, తహసీల్దార్ లు , సర్వేయర్ లు , ఆర్ఎస్ డిటి లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చిన దరఖాస్తులలో ఎక్స్‌టెన్షన్ వేరియేషన్, డాటెడ్ భూములు, ఇతర సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు అన్నిటినీ వచ్చే కలెక్టర్ కాన్ఫరెన్స్ లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాల్సిన సమస్యలను అక్కడికి వెళ్లి వెరిఫై చేసి పరిష్కరించాలన్నారు... పెండింగ్ లో ఉన్న మ్యూటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. ఇప్పటి నుండి ప్రతి మంగళవారం రెవెన్యూ పురోగతి, రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత సమావేశాల్లో మండల, డివిజన్ స్థాయి పెండింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు... అన్ క్లెయిమ్డ్ భూముల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలన్నారు.. క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, రైతుల అనుభవం, సమర్పించిన డాక్యుమెంట్లు, ఆధారాలు, ఆర్.ఓ.ఆర్, ఈ.సి వంటి అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. జాయింట్ ఎల్.పి.యం సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, రీ?సర్వే పూర్తయిన గ్రామాలలో ఫైనల్ డీఎల్ఆర్ పెండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. రెవెన్యూ వ్యవస్థలో ప్రతి అంశం రైతులకు న్యాయం చేకూరేలా, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రీ సర్వే లో విస్తీర్ణం సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. రీ సర్వే లో విస్తీర్ణంకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ఒక సర్కులర్ జారీ చేసిందని, సర్కులర్ లో ఉన్న అంశాలను చదివి, నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ నందవరం, ఎమ్మిగనూరు మండలలో పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో పట్టా భూములు ఇనామ్ భూములుగా నమోదు అయిన కేసులను గుర్తించి వాటిని 15 రోజుల్లో లోపల సుమోటో కరెక్షన్ ద్వారా పరిష్కరించాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్ కుమార్, అన్ని మండలాల తహసిల్దార్ లు, సర్వేయర్ లు, డిప్యూటీ తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం జారీ చేసిన జీవోలను క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు చేయాలి

## స్వర్ణ పంచాయతీ,స్వమిత్వ లక్ష్య సాధన కోసం కృషి చేయాలి: డి డి ఓ జాలిరెడ్డి



వరదయ్యపాలెం,జనవరి 20(శ్రీచక్ర):వరదయ్యపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు సూళ్లూరుపేట డిడిఓ జాలిరెడ్డి ఆధ్వర్యంలో మూడు మండలాలకు సంబందించిన కార్యదర్శులకు సమావేశాలు నిర్వహించారు.ప్రధానంగా రెండు అంశాలుపై చర్చలు జరిపారు.(1)స్వర్ణ పంచాయతీ:ప్రతి మండలంలో పంచాయతీ వారీగా ఇంటి పన్ను వసూలు విషయమై విచారించారు. 40% దాటిన వారిని ప్రశంసిస్తూ 40% కన్న తక్కువ వున్న వారిని హెచ్చరించి వారము దినములలోగా 50% దాటాలన్నారు.అలాగే 100% వసూలు చేసిన వారిని సాలువాతో సత్కరించారు.గృహ యజమానులు కూడా సకాలంలో ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభి వృద్ధికి తోడ్పడాలన్నారు.(2).స్వమిత్వ: స్వమిత్వ విషయమై విచారిస్తూ మండలంలో సర్వేయర్ ల కోఆపరేషన్ ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.స్వర్ణ గ్రామం / వార్డు గ్రామ సిబ్బంది విషయమై చర్చిస్తూ ప్రభుత్వం ఆదేశించు ఏ సర్వే ఐనా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశములో వరదయ్య పాలెం,బి ఎన్ కండ్రిగ,సత్యవేడు. డిప్యూటీ ఎంపీడీఓ (పిటిఎన్),డిప్యూటీ ఎంపీడీఓ(ఎస్జిఎస్డబ్ల్యూ)లు, మూడు మండలాలకు సంబందించిన కార్యదర్శులు హాజరైనారు

## సముద్ర ఒడ్డుకు చేరిన ఆల్తూరు. వినయ్ మృతదేహం




కోట :జనవరి20(శ్రీ చక్ర):కోట మండలం శ్రీనివాస సత్రం వద్ద 18వ తేదీ నలుగురు యువకులు సముద్ర స్థానానికి వెళ్లి ఇద్దరూ గల్లంతయినవిషయంతెలిసిందే.అయితేపగడాల.మున్నా మృతదే హం అయినప్పటికీ ఆల్తూరు.వినయ్ అనే మృతదేహం లభ్యం కాలేదు. ఆదివారం,సోమవారం స్థానిక పోలీసులు,రెవెన్యూ, మెరైన్ అధికారులు,మత్స్యకారులు ఆధ్వర్యంలో గాలించిన వినయ్ మృతదేహం లభ్యం కాలేదు.అయితే ఎట్టకేలకు మంగళవారం సముద్రం వద్ద ఆల్తూరు వినయ్ (19)అనే యువకుని మృతదేహం ఒడ్డుకు చేరుకుంది.ఆల్తూరు. వినయ్ గూడూరు ప్రాంతానికి చెందినవాడు.ఆల్తూరు.వినయ్ కు తండ్రి చిన్న వయసులోనే చనిపోవడం జరిగింది.ఈ నేపథ్యంలో మృతదేహం లభ్యం కావడంతో తల్లి గురవమ్మ,చెల్లెలు మృతదేహంపై పడి లబోదిబోమని కన్నీరు పెట్టారు.అనంతరం ఆల్తూరు.వినయ్ మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కోట ఎస్సై పవన్ కుమార్ కేసు నమోదు చేశారు.

## ఆశావర్కర్లకు ఎన్నారై నాగేంద్ర 15 వేలు ఆర్థిక సహాయం:పలువురు అభినందనలు



కాజులూరు, జనవరి 20( శ్రీచక్ర)చాలీచాలని జీతాలతో జీవనోపాధి కొనసాగుతున్న ఆశావర్కర్లకు మానవత్వంతో తనవంతు సహాయంగా ఎన్నారై డేగల నాగేంద్ర 15 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు .ఈసహాయాన్ని నగదు రూపంలో కాకినాడ జిల్లా సంఘం అధ్యక్షురాలు లంక దుర్గాదేవి,సహసర ఆశావర్కర్లు సమక్షంలో గొల్లపాలెం గ్రామంలో గల తిరుమల పంక్షన్ హాలులో తన చాంబర్లో అందజేశారు. జనసేన పార్టీ యువనేతగా , ప్రజాసేవలో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న బందనపూడి గ్రామ సర్పంచ్ డేగల తిరుమల వేణి సత్యనారాయణ కుమారుడు ఎన్నారై డాక్టర్ డేగల నాగేంద్రను కలిసి చాలీ చాలని జీతాలతో నెట్టుకొస్తున్నామని తాము ప్రభుత్వ రికార్డులను తయారు చేసేందుకు కావలసిన సామాగ్రిని సైతం తామే కొనుక్కోవలసిన పరిస్థితి నెలకొందని వీరు తమ సమస్యలను నాగేంద్ర దృష్టికి తెచ్చారు.దీంతో స్పందించిన నాగేంద్ర వీరికి తనవంతుగా 15 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నాగేంద్ర మానవత్వంతో చేసిన ఈసహయానీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

**ప్రజలకు సేవ చేయాలన్నదే ఈ జీవోల ప్రధాన ఉద్దేశం**
**నిబంధనలను ఉల్లంఘించినట్లయితే డిగ్రీ రద్దు**
**ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను వడ్డీతో సహా వసూలు చేస్తాం**
**శాసన సభ లెజిస్లేషన్ కమిటీ ఛైర్పర్సన్ తోట త్రిమూర్తులు**




తిరుపతి,జనవరి,20(శ్రీచక్ర)ప్రభుత్వం జారీ చేసిన జీవోలు క్షేత్రస్థాయిలో అమలుపరచాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభ లెజిస్లేషన్ కమిటీ ఛైర్పర్సన్ తోట త్రిమూర్తులు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖలు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, అసిస్టెంట్ సెక్రటరీ మరియు కమిటీ ఇంచార్జ్ విశ్వనాథం, ఏ పి ఎస్ ఏ సి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠ రెడ్డి ల తో కలిసి సమావేశం నిర్వహించి విస్తృతంగా చర్చించిన అనంతరం ఛైర్పర్సన్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ సమావేశంలో జీవో నంబర్ 85, 127, 311 అమలుపై మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ విస్తృతంగా కమిటీ సభ్యులతో కలిసి చర్చించామని తెలిపారు. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం ప్రభుత్వం జారీ చేసిన జీవోలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్నది పరిశీలించడమేనని పేర్కొన్నారు. సమావేశం సుమారు 8 మంది కమిటీ సభ్యులతో నిర్వహించడం జరిగిందని తెలిపారు.మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు వివరించగా, జీవో నెం.85లో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా తరువాత జీవో నెం.127 లో కొన్ని సవరణలు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఇన్?సర్వీస్ అభ్యర్థులకు 30% రిజర్వేషన్ అంశంపై మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రాయితీలతో పీజీ పూర్తి చేసిన వైద్యులు ప్రభుత్వ సేవలకే కట్టుబడి ప్రజలకు సేవ చేయాలన్నదే ఈ జీవోల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ రంగానికి వెళ్లిన వైద్యులపై చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారని ఇప్పటివరకు 57 మంది వైద్యులకు నోటీసులు జారీ చేయగా, కొందరి వద్ద నుంచి రికవరీ కూడా ప్రారంభమైందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించినట్లయితే డిగ్రీ రద్దు, ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను వడ్డీతో సహా వసూలు చేయడం, అవసరమైతే రూ.50 లక్షల వరకు జరిమానా విధించే అవకాశముందని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేకెన్సీలు లేకపోవడం వల్ల కొంతమంది ఎంబీబీఎస్ వైద్యులకు అవకాశాలు కల్పించలేని పరిస్థితి ఉందని, దీనిపై ప్రభుత్వం మరొకసారి అధ్యయనం చేసి కమిటీ ద్వారా తగిన నిర్ణయాలు తీసుకోవాలని సభ్యులు అభిప్రాయపడ్డారన్నారు. సమావేశంలో హెచ్ఐవి అవగాహన అంశంపైనా విస్తృతంగా చర్చ జరిగిందని రాష్ట్రంలో హెచ్ఐవి కేసులు గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో, జాతరలు జరిగే ప్రాంతాల్లో మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సభ్యులు సూచిం చారన్నారు. హెచ్ఐవి బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ను మరింత మందికి విస్తరించాలని తెలిపారు. ఈ సమావేశంలో వచ్చిన అంశాలపై మరొకసారి కమిటీ సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి సిఫార్సులు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ శాసనసభ్యులు పీలేరు, సింగనమల,నగిరి, నత్తెనపల్లి, కావలి,కిషోర్ కుమార్ రెడ్డి, శ్రావణి, గాలి భాను ప్రకాష్, కన్నా లక్ష్మీ నారాయణ,వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, డిఎంఈ రఘునందన్, డిఏ హెచ్ అండ్ ఎఫ్ డబ్ల్యు డా పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, డి ఎం అండ్ హెచ్ వో బాలకృష్ణ నాయక్ స్విమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, డాక్టర్ శైలజ, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉష కళావత్, రిజిస్టర్ అపర్ణ, డిప్యూటీ రిజిస్టర్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 22,23, తేదీల్లో రామచంద్రపురంలో బాస్కెట్బాల్ పోటీలు

### అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రవర్తి,విజేతలకు ప్రైజ్ మనీ అందజేత





రామచంద్రపురం, జనవరి 20( శ్రీచక్ర)రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఈనెల 22,23, తేదీల్లో రెండు రోజులు పాటు బాస్కెట్బాల్ పోటీలు జరగనున్నట్లు బాస్కెట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారుఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా త్రీ అండ్ త్రీ బాస్కెట్బాల్ సీనియర్ బాస్కెట్బాల్ సెలక్షన్స్, కం బాస్కెట్బాల్ సెలక్షన్స్ ఛాంపియన్షిప్ శ్రీ కృత్తివేంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో నిర్వహించారని తెలిపారు. గేమ్ లో భాగంగా పురుషులు విభాగంలో రామచంద్రపురం, మహిళల విభాగంలో రామచంద్రపురం జట్టు విజయం సాధించింది. ఇందులో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్లు ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఎంపికైన ఈ ఉమ్మడి తూర్పుగోదావరి జట్లు రామచంద్రపురం శ్రీ కృత్రి వెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఈనెల 22 23 తేదీలలో, జరుగు ఆంధ్రప్రదేశ్ రెండవ, త్రీ అండ్ త్రీ సీనియర్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పురుషులు మరియు మహిళలకు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ గేమ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జట్టును ఎంపికచేసి అనంతరం ఢిల్లీలో జరిగే నేషనల్ గేమ్ లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈసంర్భంగా జరిగిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, డాక్టర్ కోట సతీష్, బాస్కెట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గన్నమని చక్రవర్తి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక జనవాణి కార్యక్రమం





జీలుగుమిల్లి జనవరి 20 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని స్థానిక తహసిల్దారు కార్యాలయం వద్ద మంగళవారం జనవాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనీలో ముఖ్యఅతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ప్రజలు వివిధ సమస్యలు అనగా భూసమస్యలు. త్రాగునీరు. రహదారులు. గృహ నిర్మాణం . పెన్షన్లు. మరియు అనారోగ్య సమస్యలతో ఆర్జీ ల రూపంలో ప్రజలు ఎమ్మెల్యే బాలరాజు కు మరియు అధికారులకు వినతులు సమర్పించారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ప్రజల ప్రతి సమస్యను సంబంధిత అధికారుల ద్వారా వివరణ కోరి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. ప్రతి అధికారి బాధ్యతతో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు గడ్డ మణుగు రవికుమార్. సుంకవెల్లి సాయి. గుడ్ల రాంబాబు. తహసిల్దార్ ఉదయ భాస్కర్. ఎంపీడీవో కే .వెంకటలక్ష్మి. ఎంపీపీ కోర్స పోచమ్మ. సర్పంచ్ సిరి జగదాంబ. వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## గుడివాడ రాజకీయాల్లో కొత్త సమీకరణలు..

విజయవాడ, జనవరి 20, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒకప్పుడు కీలక నేతగా గుర్తింపు పొందిన మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయ ప్రయాణం మరో మలుపు తీసుకుంటుందా అన్న చర్చ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన తొలి రోజుల్లోనే తెలుగుదేశం పార్టీకి గుడ్బై చెప్పిన ఆయన, అప్పటినుంచి వైసీపీలోనే కొనసాగుతున్నారు. టీడీపీ తరపున గుడివాడ నియోజకవర్గాన్ని రెండుసార్లు ప్రాతినిధ్యం వహించిన అనుభవం ఉన్న నాని, వైసీపీలో చేరిన తర్వాత కూడా ఆ నియోజకవర్గంలో బలమైన నాయకుడిగా ఎదిగారు.వైసీపీ తరపున మూడు ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన, రెండుసార్లు విజయాన్ని సాధించారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఎదురైంది. అదే సమయంలో ఆయనకు ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువయ్యాయి. గత ఏడాది కాలంగా హైదరాబాద్కే పరిమితమై, నియోజకవర్గంలో పెద్దగా కనిపించడం లేదు. సంక్రాంతి వంటి ముఖ్యమైన పండుగ సందర్భాల్లో కూడా గుడివాడకు రాకపోవడంతో, ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఊహాగానాలు పెరిగాయి.కొడాలి నాని రాజకీయ ప్రస్థానం టీడీపీ నుంచే మొదలైంది. 2004, 2009 ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా గెలిచినా, అప్పట్లో టీడీపీ అధికారంలోకి రాలేదు. అనంతరం పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో వైసీపీలో చేరిన ఆయన, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పై తీవ్ర విమర్శలు చేస్తూ వార్తల్లో నిలిచారు. ఫలితాలు, ఆరోగ్య పరిస్థితులు కలిసి ఆయనను కొంత వెనక్కి నెట్టినట్లు కనిపిస్తోంది.

## శ్రీ కృష్ణుని గుడి నిర్మాణానికి జనసేన యువనేత ఎన్నారై నాగేంద్ర 50వేల రూపాయలు విరాళం. డిఎన్ఎఫ్ ఫౌండేషన్ ద్వారా నగదు పంపిణీ.



కాజులూరులో పలువురు అభినందనలు,కృతజ్ఞతలు.కాజులూరు, జనవరి 20( శ్రీచక్ర)మండల కేంద్రమైన కాజులూరులో నిర్మాణంలో ఉన్న కృష్ణుని గుడికి బంధనపూడి సర్పంచ్ డేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు, జనసేన యువనేత,డేగల నాగేంద్ర (ఎన్నారై) 50 వేల రూపాయలు తనవంతుగా విరాళంగా అందజేశారు.ఈమేరకు మంగళవారం నాగేంద్ర తన అనుచరులతో కలిసి తన స్వగ్రామమైన బంధనపూడిలో తన ఇంటివద్ద శ్రీ కృష్ణుని గుడి కమిటీ సభ్యులకు డేగల నాగేంద్ర ఫౌండేషన్ తరపున 50 రూపాయలు నగదు రూపంలో అందజేశారు. నాగేంద్ర ఇటీవలే సంక్రాంతి పండుగ పురస్కరించుకుని దుబాయ్ నుంచి తన ఇంటికి రావడంతో కాజులూరులో గతంలో నిర్మించిన కృష్ణుని గుడి రహదారి విస్తరణలో భాగంగా తొలగించడంతో పక్కనే వేరేచోట నూతనంగా ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.దీంతో విషయం తన అనుచరులతో ద్వారా తెలుసుకున్న నాగేంద్ర స్పందించి నిర్మాణంలో ఉన్న కృష్ణుని గుడికి తన ఫౌండేషన్ తరపున 50 వేల రూపాయలు విరాళం ప్రకటించి నగదును ఆలయ కమిటీ సభ్యులు తమ్మిరి నాగేశ్వరరావు ,మహేంద్రవాడ కొండలరావు, చింతలూరి జగన్ ,గండికోట లోవరాజు ,తమరి గంగ బాబు, మహేంద్రవాడ వీర వెంకట సత్యనారాయణ లో సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా నాగేంద్ర చేసిన ఆర్థిక సహాయం పట్ల పలువురు అభినందించారు.అలాగే నాగేంద్రకు శ్రీ కృష్ణుని గుడి సభ్యులు ఈసంధర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్ఠతకు "అన్నా"అడుగులుపార్టీ గ్రామ కమిటీలకు శ్రీకారం గానుగ పెంట గ్రామం నందుఅన్నా పర్యటన-

మార్కాపురం జానపద 20 (శ్రీ చక్ర)మార్కాపురం 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం,వైఎస్సార్ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యేఅన్నారాంబాబుమరోఅడుగుముందుకేశారు. కూటమి ప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలోప్రజాఉద్యమాన్నికొనసా గిస్తూనే,గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీపార్టీనిమరింతబలోపేతంచేయ డమేలక్ష్యంగాచేసుకున్నారు. మార్కాపురంనియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా ఈరోజు తర్లుపాడు మండలం గానుగపెంట గ్రామం నందు మంగళవారం ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా పార్టీశ్రేణులతోసమావేశం నిర్వహించి, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని,గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.××అదేవిధంగా గానుగపెంట గ్రామం నందు సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు.



పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మార్కాపురం జిల్లా హోదాలో తొలి రథసప్తమి..లక్షలాదిగా పాల్గొని జయప్రదం చేయండి: బీజేపీ నేత డాక్టర్ ఏలూరి పిలుపు.



మార్కాపురం జనవరి 20. (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా:కలి యుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వారి దివ్య సన్నిధి తిరుమలలో రథసప్తమి మహోత్సవం ఎంతటి వైభవంగా, భక్తి పారవశ్యంతో జరుగుతుందో, అదే స్థాయిలో మార్కాపురం జిల్లా కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వారి రథోత్సవం కూడా అత్యంత ఘనంగా నిర్వహించ బడు తుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .సూర్యనారాయణుడు రథారూఢుడై భూమిపై సంచరిస్తాడని భక్తులు విశ్వసించే పవిత్ర పర్వదినవే రథసప్తమి అన్నారాయన.. ఈ రోజున స్వామివారి దర్శనం చేసుకుంటే సకల పాపాలు నశించి, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుభిక్షం సిద్ధిస్తాయని.. అటువంటి మహత్తర దినాన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం నిర్వహించడం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనుందని ఏలూరి అన్నారు.. సుమారు 600 సంవత్సరాలకు పైగా ఘనమైన చరిత్ర, సంప్రదాయ వైభవాన్ని కలిగిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి అనుగ్రహ ఫలితంగానే మార్కాపురం ప్రాంతం జిల్లాగా అవతరించిందని డాక్టర్ ఏలూరి పేర్కొన్నారు. జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారిగా నిర్వహించనున్న ఈ రథసప్తమి మహోత్సవం మరింత విశిష్టతను సంతరించుకుందని తెలిపారు. ఈ నెల 25వ తేదీన జరగనున్న రథసప్తమి వేడుకలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మార్కాపురం జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు లక్షలాదిగా పాల్గొంటారని.. దీంతో ఈమహోత్సవా న్నివిజయవం తంగానిర్వహించేందుకు ప్రభుత్వం, ఆలయ సిబ్బంది సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తి, సంప్రదా యం, ఆధ్యాత్మికత సమ్మేళనంగా జరగనున్న ఈ రథసప్తమి మహోత్సవం మార్కాపురం జిల్లా ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత వెలుగులోకి తీసుకువ స్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు.

## ఏవిద్యుత్తు లైను..వెంటనే తొలగించాలి

**జిల్లా మైనార్టీ నాయకులు డిమాండ్**

**చనిపోయిన కుటుంబానికి నష్టపరిహారం ప్రకటించాలి**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్ డిమాండ్**



మార్కాపురం జనవరి 20 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని 17బ్లాక్ లో ఉన్న త్రీఫేస్ పెద్ద మెయిన్ లైన్ ను వెంటనే తొలగించి మరో ప్రాణా నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి, మరియు కరెంట్ షాక్ కు గురైన బాధితుతుడుఆటో డ్రైవర్ లేట్ షేక్ నిజాం కుమారుడు షేక్ ఖాసిం వలి కుటుంబానికి× నష్టపరిహారం వెంటనే చెల్లించాలని మార్కాపురం వైఎస్ఆర్సిపి 17 బ్లాక్ ఇన్చార్జ షేక్ కరీముల్లా డిమాండ్ చేశారుఈనెల 17తేదీన ఆటో డ్రైవర్ షేక్ నిజాం కుమారుడు షేక్ ఖాసిం ఈ త్రీఫేస్ పెద్ద లైను తగలడం వల్ల ప్రాణాపాయస్థితిలో గుంటూరు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. 17 బ్లాక్ ప్రజలకు జరుగుతున్న నష్టానికి వారి సమస్యలను పరిష్కారంకోసంఅండగానిలిచినవైస్సార్కాంగ్రెస్పార్టీ నాయకులు.17బ్లాక్ ప్రజలు త్రీఫేస్ ఎలక్ట్రిక్ లైన్ వల్ల ఈ బ్లాక్ సంబంధించిన అనేకమంది పురాణాలు పోగొట్టుకున్నారు మరియు వికలాంగులుగా అయ్యారు.పేదరికంలో జీవనం గడుపుతున్న లేట్ నిజాం కుటుంబానికి ప్రభుత్వంఆర్థిక సహాయాన్నిఅందించాలని17వబ్లాక్ ఇంచార్జి షేక్ కరీముల్లా డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులు దీని మీద చర్య తీసుకోవాలని కోరడమైనది ఇందులో పాల్గొన్నటువంటి 17వ బ్లాక్ అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు, 17వ బ్లాక్ యూత్ విభాగం అధ్యక్షుడు సయ్యద్ సర్దార్, షేక్ ఖాసిం అఓ) మరియు కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.....

## పోలా... అదిరిపోలా...

తిరుపతి, జనవరి 20, పెళ్లి కాని కుర్రాళ్ల కోసం ఓ ఊరిలో వినూత్న ప్రచారం మొదలైంది. పశువుల పండగ సందర్భంగా, కొందరు యువకులు తమ ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, తమకు పెళ్లికి సిద్ధంగా ఉన్న అమ్మాయిలు కావాలని కోరారు. స్టార్ మార్కులు పెట్టి మరీ ఈ ప్రకటన చేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కొత్త తరహా ఆలోచన ఇప్పుడు సోషల్ మీడియాలోనూ, ఊరంతా హాట్ టాపిక్ అయ్యింది.పెళ్లి కాని అబ్బాయిలు ఏం చేస్తారు.. ఏ మ్యాట్రిమోని సైటో లేదా తెలిసిన వాళ్ల ద్వారా అమ్మాయిల్ని వెతుకుతారు. 'ఇలా మా ఇంట్లో అబ్బాయి ఉన్నాడు.. మంచి అమ్మాయి ఉంటే చూసి పెట్టండి.. మావాడికి పెళ్లి చేస్తాం' అంటూ చెబుతుంటారు. కానీ ఓ ఫ్లెక్సీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 'మా ఊర్లో మంచి కుర్రాళ్లు పెళ్లికి సిద్ధంగా ఉన్నారు' అంటూ ఏకంగా వాళ్ల ఫోటోలతో అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చేశారు. ఆ ఫ్లెక్సీలో కనిపిస్తున్న యువకులకు.. మంచి వధువులు కావాలెను అని పెట్టి పెళ్లి కాని యువకులకు స్టార్ మార్క్ పెట్టారు. పండుగకు గ్రామానికి వచ్చే వారు ఈ ఫ్లెక్సీ చూసి షాక్ అయ్యారు.. ఆ అసలు విషయం తెలిసి నవ్వుకున్నారు.చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని కలికిరిపల్లెలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం పశువుల పండగ నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన వధువులు కావాలి అని ముద్రించడం కొసమెరుపు. దీన్ని చూసి ప్రతిఒక్కరూ ఇదేదో బాగుందని చర్చించుకున్నారు. వివాహాలు కానీ యువకులు కొత్త తరహా ప్రచారం చేయడం సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది.స్టార్ మార్కులతో.. సినిమా రేంజ్ బిల్డప్‌తో ఉన్న ఈ బ్యానర్లు చూసి గ్రామస్తులు ఏం ఐడియా రా బాబు అంటూ తెగ నవ్వుకుంటున్నారు.

# వరుస వివాదాల్లో దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

అనంతపురం, జనవరి 20, ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆశించిన అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఇప్పుడు పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వరుస వివాదాల్లో చిక్కుకోవడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గత కొంతకాలంగా ఆయనపై వస్తున్న ఆరోపణలు కేవలం వ్యక్తిగత విమర్శలకే పరిమితం కాకుండా, శాంతిభద్రతల సమస్యగా, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే అంశాలుగా మారుతున్నాయి.వివాదాల పరంపర మే 2025లో జిల్లా పరిషత్ సమావేశం వేదికగా ప్రారంభమైంది. జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ పట్ల ఎమ్మెల్యే ప్రసాద్, మరికొందరు అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆమె పర్సనల్ చాంబర్‌లోకి బలవంతంగా చొరబడి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోటో ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసభ్య పదజాలంతో దూషించారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మహిళా నాయకురాలి పట్ల ఎమ్మెల్యే తీరుపై అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి.ఇక ఆగస్టు 2025లో వెలుగులోకి వచ్చిన ఒక ఆడియో క్లిప్ ఎమ్మెల్యే రాజకీయ జీవితంలో పెను తుపాను సృష్టించింది. టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌ను ఉద్దేశించి ఆయన అసభ్య వ్యాఖ్యలు చేశారని, అనంతపురంలో ఆయన సినిమా 'వార్ 2' ప్రదర్శించకుండా అడ్డుకుంటామని బెదిరించారని ఎన్టీఆర్ అభిమానులు భగ్గుమన్నారు. ఈ వ్యవహారం ముదిరి ఎమ్మెల్యే కార్యాలయంపై దాడులు, నిరసనలకు దారితీసింది. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని మందలించడంతో, ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పి సర్దుబాటు చేసుకున్నప్పటికీ, అభిమానుల్లో ఆయనపై ఉన్న ఆగ్రహం చల్లారలేదు.ఈ ఏడాది ప్రారంభం నుంచి ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణలు మరింత తీవ్ర రూపం దాల్చాయి. జనవరి 13న అనంతపురంలోని ఒక ఎగ్జిబిషన్ వద్ద ఎమ్మెల్యే గన్‌మన్ షేక్ షా చేసిన హల్‌చల్ సంచలనం సృష్టించింది. నిర్వాహకుల నుంచి రూ.10 లక్షల మామూలు డిమాండ్ చేశారని, నిరాకరించినందుకు స్టాఫ్‌పై దాడి చేసి భయానక వాతావరణం సృష్టించారని బాధితులు వాపోతున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు గన్‌మన్‌ను సస్పెండ్ చేసినప్పటికీ, ఈ వ్యవహారం వెనుక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా, ఇటీవల ఎమ్మెల్యే అనుచరులపై మరిన్ని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అడిగినంత డబ్బు ఇవ్వలేదని ఒక వైన్ షాపును తగలబెట్టించారనే ఆరోపణలున్నాయి. విలువైన భూములను ఆక్రమించుకోవడం లేదా సెటిల్‌మెంట్ల పేరుతో బెదిరింపులకు దిగడం అలవాటుగా మారిందని స్థానికులు చెప్పుకుంటున్నారు. ఆస్రా కళ్ల అద్దాల దుకాణానికి సంబంధించి ఒక భూ వివాదంలో ఎమ్మెల్యే తలదూర్చారు. అసభ్యకరమైన పదజాలంతో దుకాణం మహిళా యజమానిపై వ్యాఖ్యలు చేశారు. ఆ ఆడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.ఈ ఆరోపణలన్నింటినీ ఎమ్మెల్యే వర్గం 'రాజకీయ కుట్ర'గా కొట్టిపారేస్తోంది. అయితే, జిల్లాలో ఎంతోమంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, కేవలం దగ్గుపాటి ప్రసాద్ పైనే ఇన్ని రకాల ఆరోపణలు ఎందుకు వస్తున్నాయన్నది ప్రజల ప్రశ్న. నిప్పు లేనిదే పొగ రాదు అన్నట్లుగా, ఆయన అనుచరుల అరాచకాలు శ్రుతి మించుతున్నాయని సామాన్య ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలు తీర్చాల్సింది పోయి, వసూల్ రాజా అవతారం ఎత్తడంపై ప్రజల్లో అసహనం పెరుగుతోంది.తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకుంటున్న తరుణంలో, ఎమ్మెల్యే ప్రసాద్ వ్యవహారం పార్టీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం, పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. నిజానిజాలు విచారణలో తేలాల్సి ఉన్నప్పటికీ, ఒక ప్రజాప్రతినిధిగా ఆయన తన నైతికతను కోల్పోయారనే వాదన బలంగా వినిపిస్తోంది.

## వైసీపీలో అంతర్గతంగా అసంతృప్తి



విజయనగరం, జనవరి 20, ప్రస్తుతం వైసీపీలో అంతర్గతంగా అసంతృప్తి పెరుగుతోందన్న మాట ఆ పార్టీ నాయకుల నుంచే వినిపిస్తోంది. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై పైచేయి సాధించేందుకు ఎంచుకున్న వ్యూహాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వడం లేదని వారు భావిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం వైసీపీ చేస్తోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఇవన్నీ గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే ప్రారంభమయ్యాయని, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటికి క్రెడిట్ తీసుకుంటున్నారని ప్రచారం చేస్తున్నారు.అయితే ఈ ప్రచారం ప్రజల్లో పెద్దగా ప్రభావం చూపడం లేదని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. ఏ పని చేసినా అది జరిగినప్పుడే చెప్పుకోవాలి అన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉందని అంటున్నారు. నిజంగా ఆ పనులు అప్పట్లో జరిగి ఉంటే, అప్పుడే వాటిని ప్రజల ముందు బలంగా ఉంచాల్సిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఆలస్యంగా చెప్పుకుంటున్న మాటలకు ప్రజలు పెద్దగా స్పందించడం లేదని వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంకొక వైపు సోషల్ మీడియా ప్రచారం కూడా పార్టీకి కలిసి రావడం లేదన్న చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటున్న కార్యక్రమాల్లో చేసిన వ్యాఖ్యలను కోట్ చేస్తూ, వాటిని వక్రీకరించి పోస్టులు పెట్టడం ద్వారా లాభం ఉంటుందని భావించారు. కానీ ఈ ప్రయత్నం కూడా ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని నేతలే చెబుతున్నారు. ఇలాంటి అనుచిత ప్రచారం వల్ల ప్రభుత్వానికి నష్టం కంటే, తమకే నష్టం జరుగుతోందన్న భావన పార్టీ లోపల పెరుగుతోంది.మొత్తంగా చూస్తే వైసీపీ ఎంచుకున్న రాజకీయ ఎత్తులు పనిచేయడం లేదన్న భావన బలపడుతోంది. ఇదే సమయంలో పార్టీ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న నాయకుల సంఖ్య కూడా పెరుగుతోందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ముందుగా వీరిని నిలువరించాల్సిన అవసరం ఉందని కొందరు సూచిస్తున్నా, అధిష్టానం నుంచి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని అంటున్నారు. పోయేవారు పోతే పోనీయండి అన్న ధోరణి కొనసాగుతుండటంతో మిగిలిన నాయకుల్లోనూ నిరాశ పెరుగుతోంది.ఈ పరిస్థితుల్లో చిన్న అవకాశం దొరికినా పార్టీ వీడేందుకు సిద్ధంగా ఉన్నామని కొందరు బహిరంగంగానే చెబుతున్నారని సమాచారం. ఒకప్పుడు బలమైన కేడర్, స్పష్టమైన వ్యూహాలతో ముందుకు సాగిన పార్టీ ఇప్పుడు అయోమయంలో ఉందన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందాలంటే కేవలం ప్రచారంతో కాకుండా, స్పష్టమైన దిశానిర్దేశం, నాయకత్వ నిర్ణయాలు అవసరమన్న చర్చ వైసీపీ వర్గాల్లోనే సాగుతోంది.ఇదిలా ఉండగా, గత ఎన్నికల సమయంలోనే తాను మళ్లీ పోటీ చేయబోనని నాని ప్రకటించారు. తన సోదరుడి కుమారుడిని రాజకీయ వారసుడిగా సూచించినా, పార్టీ పెద్దల ఆలోచన వేరేలా ఉన్నట్లు తెలుస్తోంది. నానిని నియోజకవర్గ రాజకీయాల నుంచి తప్పించి, పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించాలన్న అభిప్రాయం ఉన్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. 2029 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తే, ఆయనకు రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటి పదవులు దక్కే అవకాశముందన్న ప్రచారం కొనసాగుతోంది. ఇందులో ఎంత నిజం ఉందో రానున్న రోజుల్లో తేలాల్సి ఉంది.

## లిక్కర్ కేసు ఈడీ ఎంట్రీ...

**ఇక దబిడి దిబిడే**


విజయవాడ, జనవరి 20, .ఏపీ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి మారినట్లు స్పష్టం అవుతుంది. కేంద్రంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. అక్కడ బిజెపి సారథ్యం వహిస్తోంది. ఏపీలో టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నడుస్తోంది. ఈ రెండు చోట్ల పరస్పరం బిజెపి, టిడిపి కలిసి ముందుకు సాగుతున్నాయి. అయితే ఏపీ విషయానికి వస్తే ప్రతిపక్ష స్థానంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో బిజెపి ఉదాసీనంగా ఉందన్న టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. కొన్ని రకాల వ్యాఖ్యానాలు చేశారు. బిజెపి వైఖరిని తేల్చి చెప్పారు. త్వరలో కొన్ని రకాల సంచలనాలు నమోదవుతాయని కూడా సంకేతాలు ఇచ్చారు. క్షేత్రస్థాయిలో అందుకు తగ్గ పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి.మద్యం కుంభకోణం కేసును ఏపీ సిఐడి దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొంతమంది అరెస్టులు జరిగాయి. అందులో కొందరు బెయిల్ పై బయటకు వచ్చారు. అలానే సుప్రీంకోర్టు వరకు వెళ్లి అరెస్టును తప్పించుకోవాలని చూశారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి. కానీ ఆయనకు అవకాశం దక్కలేదు. అరెస్టు తప్పలేదు. ఎలాగోలా బెయిల్ పై బయటకు వచ్చారు మిథున్ రెడ్డి. కానీ అంతకంటే ముందే ఈ కేసులో నిందితుడిగా ఉన్నారు విజయసాయిరెడ్డి. ఆయన మాత్రం అరెస్ట్ కాలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన ఈ కేసులో సహకారం అందించడం వల్లే అరెస్టు కాలేదని ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంలో ఎంత వాస్తవం ఉందో తెలియదు కానీ.. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేతలను ఇరకాటంలో పెట్టింది మాత్రం విజయసాయిరెడ్డి. ఇప్పుడు అదే విజయసాయి రెడ్డికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ నుండి పిలుపు వచ్చింది. ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని ఈడి నోటీసులు ఇచ్చింది. అది గడవక ముందే ఈరోజు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి సైతం ఈడి నోటీసులు ఇచ్చింది. 23న విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొంది.అయితే ఇప్పటివరకు వైసీపీ విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి భిన్న వైఖరితో ఉందన్న ప్రచారం సాగింది. గత స్నేహాన్ని దృష్టిలో పెట్టుకుని వైసీపీ విషయంలో కొంత మినహాయింపు వస్తుందని ఆ పార్టీ నేతలు భావించారు. అందుకే వైసిపి విమర్శలు కేవలం టిడిపి, జనసేనకు మాత్రమే పరిమితం అయ్యేవి. కానీ ఇప్పుడు ఈ డి మద్యం కుంభకోణం కేసులో ఎంట్రీ ఇచ్చింది.. నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు విచారణకు పిలిచింది. బిజెపి మారిన వైఖరిని ఇది స్పష్టం చేస్తోంది. సరిగ్గా ఇదే సమయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఈ కేసులో సంచలనాలు నమోదు కాబోతున్నాయని తేల్చి చెప్పారు. దీంతో పొలిటికల్ వర్గాల్లో విస్తృతమైన చర్చ నడుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## రైతుల ఒకే చోట రిటర్నబుల్ ప్లాట్లు

విజయవాడ, జనవరి 20, రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో భూమిని సమీకరించనున్నారు. ఇప్పటికే ప్రక్రియ కూడా మొదలైంది. మరోవైపు అమరావతి కోసం తొలివిడత భూసమీకరణ సమయంలో చేసిన విధంగా కాకుండా.. రెండో విడతలో భూములు ఇచ్చే రైతులకు ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని సీఆర్డీఏ భావిస్తున్నట్లు సమాచారం. ఏడు గ్రామాల రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలో సీఆర్డీఏ ఉన్నట్లు తెలిసింది.అమరావతి రాజధాని కోసం ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని రెండో విడతలో సమీకరించనున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనుంది. అయితే తొలివిడతలో మాదిరిగా కాకుండా ఈసారి రైతులందరికీ ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నట్లు సమాచారం. అమరావతి కేపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చే రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్డీఏ సింగిల్ లేఅవుట్ అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం.ఈ దిశగా సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనకు ఆమోదం కోసం ప్రభుత్వానికి నివేదించనున్నారు. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతోంది. తొలి దశలో రైతులకు ప్లాట్లు తిరిగి ఇచ్చేందుకు ప్రతి గ్రామంలో లేఅవుట్లను అభివృద్ధి చేశారు. రైతులు తమ గ్రామాల్లోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని పట్టుబట్టడంతో ప్రభుత్వం.. వారి గ్రామాల్లోనే లేఅవుట్లను అభివృద్ధి చేశారు.అయితే ఈ నిర్ణయంతో లేఅవుట్ల అభివృద్ధి తర్వాత ప్రభుత్వానికి లభించిన భూమి వేర్వేరు ప్రాంతాలలో ఉండిపోయింది. పెద్ద కేటాయింపులు చేయడానికి ఒకే చోట పెద్ద మొత్తంలో భూమి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రభుత్వానికి సమస్యలు ఎదురయ్యాయి. మరోవైపు ఎక్కువ లేఅవుట్లు ఉండటం వల్ల ప్రతి లేఅవుట్‌కు ప్రత్యేక మౌలిక సదుపాయాలు అవసరమని, దీనివల్ల ఖర్చులు పెరుగుతాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే రెండో విడతలో భూములు అప్పగించే రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి.. అందులోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలు చేస్తున్నారు. మరోవైపు ఒకే చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రభుత్వం సేకరించిన భూములు ఏకీకృతం అవుతాయని, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి ప్రాజెక్టులకు కేటాయించడానికి అనుకూలంగా ఉంటాయని సీఆర్డీఏ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులకు ఒకే చోట భారీ భూమి అవసరమని అధికారులు చెప్తున్నారు.మరోవైపు అభివృద్ధి చేసిన ప్లాట్లను వెంటనే అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. ఒకే లేఅవుట్‌ను అభివృద్ధి చేస్తే పనులు త్వరగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచేందుకు సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు

## మంచు వల్ల విమానాల రాకపోకలు ఆలస్యం

గన్నవరం,ఐదు రోజుల నుంచి మంచు అధికంగా ఉండటంతో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానాల రాకపోకలు ఆలస్యం అవుతున్నాయి. పరిస్థితి మంగళవారం ఉదయం ఇదే కొనసాగింది. మంగళవారం ఉదయం సింగపూర్ నుంచి 7:45 రావలసిన విమానం 9:00 గంటలకు ఆలస్యం నడుస్తున్నాయి. హైదరాబాదు ఇండిగో విమానాలు గంటకు పైబడి ఆలస్యంగా నడిచాయి . విజయవాడ నుంచి ఢిల్లీ విమానాశ్రయానికి ఈరోజు ఉదయం 9:00 గంటలకు వెళ్ళవల్సిన ఈ ఫ్లైట్ 9:45 గంటలకు ఆలస్యం బయలుదేరా నుంది. అలాగే గన్నవరం నుంచి విశాఖపట్నం ఈరోజు ఉదయం 07 :30 నిముషాలకు వెళ్లాల్సిన విమానం 9:40 నిముషాలకు బయలుదేరనుందని అన్నారు. విమానాల రాకపోకలు ఆలస్యం కావడంతో ప్రయాణికులు కొంతమేర అసౌకర్యానికి గురయ్యారు. 8:15 నిముషాలకు ఢిల్లీ నుంచి విజయవాడ విమానాశ్రయానికి 8:56 నిముషాలకు ఆలస్యం గా చేరుకొనున్నాయి.




# డయాబెటిస్ రోగులకు వరం.. రోజూ నాలుగు ఈ ఆకులు తింటే అద్భుత ప్రయోజనం!



భారతీయ వంటకాలలో కరివేపాకుది ఒక ప్రత్యేక స్థానం. దీనిని సువాసన కోసం, రుచి కోసం విరివిగా వాడుతుంటారు. అయితే, కరివేపాకు కేవలం రుచి, సువాసనకే పరిమితం కాదు, ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా, డయాబెటిస్ (మధుమేహం) రోగులకు ఇది ఒక వరమని చెప్పవచ్చు. డయాబెటిస్ అంటే ఏమిటి? డయాబెటిస్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. మన శరీరం ఆహారాన్ని శక్తిగా మార్చే ప్రక్రియలో లోపం ఏర్పడినప్పుడు ఇది వస్తుంది. మనం తిన్న ఆహారంలోని గ్లూకోజ్ ను శక్తిగా మార్చడానికి ఇన్సులిన్ అనే హార్మోన్ అవసరం. డయాబెటిస్ ఉన్నవారిలో, శరీరం తగినంత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం లేదా ఉత్పత్తి చేసిన ఇన్సులిన్ ను సరిగా ఉపయోగించుకోలేకపోవడం జరుగుతుంది. దీనివల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగిపోతాయి. కరివేపాకు ఎలా సహాయపడుతుంది? కరివేపాకులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీనిలో ఉండే కొన్ని ప్రత్యేక గుణాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: కరివేపాకులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. అంతేకాకుండా, కరివేపాకు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది: శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడాన్ని 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' అంటారు. కరివేపాకు ఈ ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను తగ్గించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. దీనివల్ల శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. 5 యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షిస్తాయి. డయాబెటిస్ రోగులలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి కరివేపాకు వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: డయాబెటిస్ తరచుగా జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కరివేపాకు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది: కరివేపాకు చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ) స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, డయాబెటిస్ రోగులకు ఇది చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: కరివేపాకులోని ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది, ఇది డయాబెటిస్ నిర్వహణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కరివేపాకును ఎలా ఉపయోగించాలి? కరివేపాకును ఆహారంలో అనేక రకాలుగా ఉపయోగించవచ్చు ప్రతిరోజూ ఉదయం కొన్ని పచ్చి కరివేపాకు ఆకులను నమిలి తినవచ్చు. కరివేపాకు ఆకులను ఎండబెట్టి పొడి చేసి, కూరల్లో, చట్నీల్లో, పప్పుల్లో వేసుకోవచ్చు. కొన్ని కరివేపాకు ఆకులను నీటిలో మరిగించి, వడకట్టి టీ లాగా తాగవచ్చు. కరివేపాకు నూనెను తలకు పట్టించి మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. గమనిక: కరివేపాకు డయాబెటిస్ కు ఒక సహజ నివారణ మాత్రమే. ఇది మందులకు ప్రత్యామ్నాయం కాదు. డయాబెటిస్ ఉన్నవారు వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. కరివేపాకును ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా, డయాబెటిస్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

# కొలెస్ట్రాల్ పెరిగితే చర్మంపై కనిపించే డేంజర్ సంకేతాలు ఇవే.. చెక్ చేసుకోండి!

మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే, అది కేవలం గుండె జబ్బులకే కాదు, చర్మ సమస్యలకు కూడా దారితీస్తుందని మీకు తెలుసా? అవును, మీరు విన్నది నిజమే! అధిక కొలెస్ట్రాల్ చర్మంపై వివిధ రూపాల్లో తన ఉనికిని చాటుకుంటుంది. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా, మనం కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. మరి, ఆ సంకేతాలు ఏమిటో, వాటిని ఎలా గుర్తించాలో తెలుసుకుందామా? కొలెస్ట్రాల్ అనేది మన శరీరంలో ఉండే ఒక రకమైన కొవ్వు పదార్థం. ఇది కణాల నిర్మాణానికి, హార్మోన్ల ఉత్పత్తికి అవసరం. అయితే, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే, అది రక్తనాళాల్లో పేరుకుపోయి, రక్తప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. ఈ ప్రభావం చర్మంపై కూడా కనిపిస్తుంది. ఎందుకంటే, చర్మానికి పోషకాలు, ఆక్సిజన్ అందాలంటే రక్తప్రసరణ సక్రమంగా జరగాలి. కొలెస్ట్రాల్ పెరిగితే, ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు చర్మంపై కనిపించే సంకేతాలు: జాంథోమాస్ : కొలెస్ట్రాల్ చర్మం కింద పేరుకుపోయినప్పుడు ఏర్పడే చిన్న, పసుపు రంగు గడ్డలు. ఇవి కనురెప్పలు, మోచేతులు, మోకాళ్లు, చేతులు, పాదాలు మరియు పిరుదులపై ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి నొప్పిలేకుండా ఉంటాయి, కానీ కొలెస్ట్రాల్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నాయని సూచిస్తాయి. జాంథెలాస్మా : ఇది కనురెప్పలపై ఏర్పడే పసుపు రంగు మచ్చలు. ఇవి కొవ్వు పేరుకుపోవడం వల్ల ఏర్పడతాయి. ఇవి నొప్పిలేకుండా ఉంటాయి, కానీ కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తాయి. సోరియాసిస్ : సోరియాసిస్ అనేది చర్మంపై ఎర్రటి, పొలుసుల మచ్చలు ఏర్పడే ఒక చర్మ వ్యాధి. అధిక కొలెస్ట్రాల్ సోరియాసిస్ తీవ్రతను పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంటే, కొలెస్ట్రాల్ పెరిగితే, సోరియాసిస్ మరింత బాధపెడుతుంది. చర్మం మంట, దురదతో ఇబ్బంది పెడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు ఎక్జిమా మరింత తీవ్రమవుతుంది. చర్మం పొరలు ఊడిపోవడం, దురద భరించలేనంతగా ఉండటం జరుగుతుంది. చర్మం రంగు మారడం: కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నప్పుడు చర్మం పసుపు రంగులోకి మారవచ్చు. ముఖ్యంగా అరచేతులు, అరికాళ్లలో ఈ మార్పును గమనించవచ్చు. దీనికి కారణం అధిక కొలెస్ట్రాల్ రక్తప్రసరణను దెబ్బతీయడమే. నెయిల్ బెడ్స్‌లో మార్పులు: గోళ్ల కింద ఉండే చర్మం రంగు మారడం, గోళ్లు పెళుసుబారడం లేదా గీతలు పడటం వంటివి కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి సంకేతాలు కావచ్చు. గోళ్లు అందవిహీనంగా మారతాయి. చర్మంపై పుండ్లు ఏర్పడవచ్చు. ఇవి త్వరగా మానవు మరియు మళ్లీ మళ్లీ వస్తూ ఉంటా జుట్టురాలడం: అధిక కొలెస్ట్రాల్ జుట్టు రాలడానికి కూడా కారణమవుతుంది. జుట్టు పలుచబడటం లేదా ఎక్కువగా రాలడం వంటి సమస్యలు ఉంటే, కొలెస్ట్రాల్ పరీక్ష చేయించుకోవడం మంచిది. అంతే కాకుండా చర్మం సహజ తేమను కోల్పోయి పొడిగా మారుతుంది. ఇది కొలెస్ట్రాల్ పెరగడం వల్ల రక్తప్రసరణ సరిగా జరగకపోవడం వలన జరుగుతుంది. కొలెస్ట్రాల్‌ని ఎలా నియంత్రించాలి? ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చేపలు వంటివి ఎక్కువగా తినాలి. కొవ్వు పదార్థాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్ తగ్గించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. అధిక బరువు ఉంటే, తగ్గించుకోవడం చాలా ముఖ్యం. ధూమపానం మానేయాలి. ధూమపానం కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్‌ను నిర్లక్ష్యం చేస్తే, అది గుండె జబ్బులు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. చర్మంపై కనిపించే సంకేతాలను గుర్తించి, సకాలంలో వైద్యుడిని సంప్రదించడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ సమస్యలకు దూరంగా ఉండవచ్చు.



# ఉదయాన్నే ఈ వాటర్ తాగితే.. హీరోయిన్‌ను కూడా మీ ముందు దిగదుడుపే!



ఒకప్పుడు, చాలా మందికి తెలియని ఓ రహస్యం ఉండేది. అదే కీరదోస నీళ్లు! మామూలుగా మనం కీరదోసకాయ ముక్కల్ని తినేసి, నీళ్లని పారబోస్తాం. కానీ, ఆ నీళ్లలోనే అసలు సిసలైన పోషకాలు దాగున్నాయని ఎంతమందికి తెలుసు? అవును, మీరు విన్నది నిజమే! కీరదోస నీళ్లు కేవలం దాహం తీర్చడమే కాదు, మన శరీరానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. అవేంటో తెలుసుకోవాలని ఉందా? అయితే పదండి, కీరదోస నీళ్ల ప్రపంచంలోకి వెళ్దాం! కీరదోస నీళ్లలో దాగున్న నిధి: కీరదోసకాయలో 95% నీరే ఉంటుంది. అందుకే, దీని నీళ్లు మనల్ని తక్షణమే చల్లబరుస్తాయి. వేసవిలో వడదెబ్బ తగలకుండా కాపాడతాయి. అంతేకాదు, ఇందులో విటమిన్ కె, విటమిన్ సి, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్ వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలోని అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. అందాల ఆరోగ్యం కోసం: బరువు తగ్గాలనుకుంటున్నారా? కీరదోస నీళ్లు మీకు మంచి స్నేహితుడు. ఇందులో కేలరీలు చాలా తక్కువ. పైగా, జీర్ణక్రియను మెరుగుపరిచి, కొవ్వును కరిగిస్తాయి. కీరదోస నీళ్లలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం తేమగా, యవ్వనంగా కనిపిస్తుంది. కీరదోస నీళ్లలో ఉండే సిలికా, సల్ఫర్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా, దృఢంగా తయారవుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు: కీరదోస నీళ్లలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ కె ఎముకలను దృఢంగా చేస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. కీరదోస నీళ్లు అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తాయి. పేగులను శుభ్రంగా ఉంచుతాయి. కీరదోస నీళ్లు శరీరంలోని వ్యర్థాలను, విషపదార్థాలను బయటకు పంపిస్తాయి. మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కీరదోస నీళ్లలోని యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. కీరదోస నీళ్లు తయారు చేయడం చాలా సులభం! ఒక కీరదోసకాయను శుభ్రంగా కడిగి, చిన్న ముక్కలుగా తరగండి. ఈ ముక్కలను ఒక గ్లాసు నీటిలో వేసి, రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే ఆ నీటిని వడకట్టి తాగండి. కావాలంటే, రుచి కోసం నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా కలుపుకోవచ్చు. కీరదోస నీళ్లు ప్రకృతి మనకు ప్రసాదించిన ఓ వరం. వీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మరి ఇంకెందుకు ఆలస్యం? ఈరోజే కీరదోస నీళ్లను మీ ఆహారంలో భాగం చేసుకోండి. ఆరోగ్యాన్ని, అందాన్ని సొంతం చేసుకోండి!

# ఆవలింతలు వల్ల ఎన్ని నష్టాలో తెలిస్తే జీవితంలో మళ్లీ ఆవలించరు

ఆవలింత అనేది మన శరీరం చేసే ఒక సహజమైన ప్రక్రియ. సాధారణంగా అలసట, నిద్రలేమి, బోర్‌డం వంటి కారణాల వల్ల ఆవలింతలు వస్తాయి. అయితే, అతిగా ఆవులించడం కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉండవచ్చు. ఇది నిద్ర వచ్చే ముందు జరిగే అసంకల్పిత చర్య.ఆవులించినప్పుడు 1 మనం చెవులు రిక్కించి, గట్టిగా ఊపిరి పీల్చి కొంత సమయం తర్వాత విడిచిపెడతాము. ఆవులించినప్పుడు ఒళ్ళు విరుచుకుంటే దానిని పాండిక్యులేషన్ అంటారు. అయితే, ఆవలింత వల్ల కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఆవలింత వల్ల కలిగే ప్రయోజనాలు మెదడు చల్లబరుస్తుంది: ఆవలింత సమయంలో, మనం లోతుగా శ్వాస తీసుకుంటాము. దీని వల్ల మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. ఇది మెదడును చల్లబరుస్తుంది, దాని పనితీరును మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: ఆవలింత సమయంలో, మన కండరాలు సాగుతాయి. ఇది ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. మెలకువగా ఉంచుతుంది: ఆవలింత మెదడును ఉత్తేజపరుస్తుంది, ఇది మనల్ని మెలకువగా ఉంచుతుంది. సాంఘికంగా సహాయపడుతుంది: ఆవలింత ఒక అంటు వ్యాధిలాంటిది. ఒకరు ఆవులిస్తే, పక్కనున్నవారు కూడా ఆవులిస్తారు. ఇది ఒక సామాజిక సంకేతంగా పరిగణించవచ్చు. అయితే, అతిగా ఆవులించడం కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉండవచ్చు. ఇక అన్ని యూనివర్సిటీల్లో 5 ఆవలింత వల్ల కలిగే నష్టాలు అలసట: ఆవలింతలు ఎక్కువగా వస్తుంటే, అది అలసటకు సంకేతం. గుండె సమస్యలు: కొన్ని అధ్యయనాల ప్రకారం, అతిగా ఆవులించడం గుండె సమస్యలకు సంకేతంగా ఉండవచ్చు. శ్వాసకోశ సమస్యలు: అతిగా ఆవులించడం వల్ల శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మెదడు సమస్యలు: నిద్ర లేమి, అలసట వంటి కారణాల వల్ల మెదడుకు సరిపడా ఆక్సిజన్ అందకపోవడం వల్ల మెదడుకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మానసిక సమస్యలు: అతిగా ఆవులించడం వల్ల మనసులో అనిశ్చితత, ఆందోళన వంటి భావనలు తలెత్తవచ్చు. నిద్రలేమి: శరీరానికి సరిపడినంతగా నిద్ర లేకపోతే ఆవలింతలు వస్తుంటాయి. మందుల దుష్ప్రభావాలు: కొన్ని మందుల దుష్ప్రభావాలు, మోతాదు ఎక్కువ అవడం వల్ల కూడా ఆవలింతలు వస్తాయి. జీర్ణక్రియ సమస్యలు: ఎక్కువగా ఆవలించడం వల్ల జీర్ణక్రియ వ్యాధులకు కూడా కారణం అవుతుంది. నిద్ర రుగ్మతలు: స్లీప్ అప్నియా లేదా నార్కోలెప్సీ వంటి నిద్ర రుగ్మతలు ఉండటం వల్ల ఆవలింతలు వస్తాయి. ఆందోళన లేదా ఒత్తిడి: ఆవలింత కూడా ఆందోళన, ఒత్తిడికి ఒక లక్షణమే.పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి.





# స్పోర్ట్స్ న్యూస్

## ముంబై ఇండియన్స్ ఫైనల్ చేరాలంటే..?

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2026 సీజన్ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే ఐదు జట్లు దాదాపు ఐదేసి లీగ్ మ్యాచ్‌లు ఆడాయి. ఈ ఐదు మ్యాచ్‌లకు ఐదు గెలిచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఐదు మ్యాచ్‌ల్లో రెండు గెలిచి ముంబై ఇండియన్స్ మెరుగైన రన్‌రేట్‌తో రెండో స్థానంలో నిలిచింది.యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ రెండేసి విజయాలతో మూడు, నాలుగు స్థానాల్లో ఉండగా.. ఢిల్లీ క్యాపిటల్స్ ఒకే ఒక్క విజయంతో అట్టడుగు స్థానంలో ఉంది. దాంతో ప్లే ఆఫ్స్ సమరం ఆసక్తికరంగా మారింది.డబ్ల్యూపీఎల్ రూల్స్ ప్రకారం లీగ్ దశ మ్యాచ్‌లు ముగిసే సరికి పాయింట్స్ టేబుల్‌లో టాప్-3లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. అగ్రస్థానంలో నిలిచే జట్టు నేరుగా ఫైనల్ చేరనుండగా.. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు టైటిల్ పోరుకు అర్హత సాధిస్తోంది.ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల్లో రెండేసి విజయాలతో రెండో స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ తమ తదుపరి మూడు మ్యాచ్‌లకు మూడు గెలిస్తే నేరుగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేల ఒక మ్యాచ్‌లో ఓడి మరో రెండు గెలిస్తే.. ఆ జట్టు ఖాతాలో 8 పాయింట్స్ చేరుతాయి. అప్పుడు యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అప్పుడు నెట్ రన్‌రేట్ కీలకం అవుతుంది. చివరి మూడు మ్యాచ్‌ల్లో ఒక్కటి మాత్రమే గెలిస్తే ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతాయి.ప్రస్తుత పరిస్థితుల్లో ముంబై ఇండియన్స్ నేరుగా ఫైనల్ చేరడం కష్టం. అద్భుతం జరిగితే తప్పా ఇది సాధ్యం కాదు. ఎందుకంటే ముంబై ఇండియన్స్ చివరి మూడు మ్యాచ్‌లకు మూడు గెలిచినా.. గరిష్టంగా 10 పాయింట్లు మాత్రమే సాధించగలదు. ఆర్సీబీ ఐదు మ్యాచ్‌లకు ఐదు గెలిచి 10 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు తమ చివరి మూడు మ్యాచ్‌లకు మూడింటిని ఘోరంగా ఓడిపోవడంతో పాటు ముంబై ఇండియన్స్ మెరుగైన రన్‌రేట్‌తో గెలవాలి. ఇతర జట్లు కూడా 10 పాయింట్స్ సాధించవద్దు. అప్పుడే ముంబై ఇండియన్స్ నేరుగా ఫైనల్ చేరగలదు. ఇలా జరగడం అసాధ్యం. ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకొని ఎలిమినేటర్‌లో విజయం సాధిస్తేనే ముంబైకి ఫైనల్ బెర్త్ దక్కుతుంది.



## టీమిండియాలో అతను మరో హార్దిక్ పాండ్యా: ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిపై మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసల జల్లు కురిపించాడు. జట్టులో అతను మరో హార్దిక్ పాండ్యా అవుతాడని కొనియాడాడు. న్యూజిలాండ్‌తో ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో నితీష్ కుమార్ రెడ్డి హాఫ్ సెంచరీతో రాణించాడు. విరాట్ కోహ్లీతో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.బౌలింగ్‌లో వికెట్లు తీయనప్పటికీ గంటకు 135 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినా.. నితీష్ కుమార్ రెడ్డి ప్రదర్శనపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తుంది. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో నితీష్ రెడ్డికి మరిన్ని అవకాశాలు ఇస్తామని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు.ఇర్ఫాన్ పఠాన్ సైతం నితీష్ కుమార్ రెడ్డికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలని సూచించాడు. 'నితీష్ కుమార్ రెడ్డి సానుకూల ఆటను కనబరిచాడు. హాఫ్ సెంచరీతో రాణించాడు. వాషింగ్టన్ సుందర్ గాయపడటంతో రాజ్‌కోట్‌లో నితీష్ రెడ్డికి అవకాశం దక్కింది. అయితే అతన్ని తొలి మ్యాచ్ నుంచే తుది జట్టులో ఆడించాల్సింది. నితీష్ రెడ్డి పెద్ద షాట్లు ఆడటంతో పాటు స్పిన్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. అద్భుతంగా స్ట్రైక్ రొటేట్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో కీలక భాగస్వామ్యాల్లో భాగమయ్యాడు.చాలా అలవోకగా భారీ షాట్స్ ఆడుతున్నాడు. అది పుల్ షాట్ అయినా.. స్ట్రైట్ షాట్ అయినా చాలా ఈజీగా బాదుతున్నాడు. అతని బౌలింగ్ విధానం కూడా అద్భుతంగా ఉంది. గంటకు 135 కిలోమీటర్ల వేగంతో బంతులు సంధించాడు. ఇది మంచి స్పీడ్. హార్దిక్ పాండ్యాకు ప్రత్యామ్నాయ ఆల్‌రౌండర్‌గా కనిపిస్తున్నాడు. కొన్ని మ్యాచ్‌ల్లో విఫలమైనా.. అతనికి టీమ్‌మేనేజ్‌మెంట్ అండగా ఉండాలి. అప్పుడే అతను గొప్ప ఆల్‌రౌండర్‌గా మారుతాడు.'అని టీమ్‌మేనేజ్‌మెంట్ ఇర్ఫాన్ పఠాన్ సూచించాడు.నితీష్ కుమార్ రెడ్డి 2024లో భారత్ తరఫున టీ20, టెస్ట్ ఫార్మాట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్‌లో అతను సెంచరీ బాది అందర్నీ ఆకట్టుకున్నాడు. వన్డేల్లో 4 మ్యాచ్‌లు ఆడి 33.33 సగటుతో పాటు హాఫ్ సెంచరీతో 100 పరుగులు చేశాడు. 10 టెస్ట్‌ల్లో 26.40 సగటుతో 396 పరరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ ఉండగా.. బౌలింగ్‌లో 8 వికెట్లు తీసాడు.న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో టీమిండియా కోల్పోయిన సంగతి తెలిసిందే. 38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలిచింది. ఇండోర్ వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ 41 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. విరాట్ కోహ్లీ శతకం చెలరేగినా.. హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది.



## లండన్ వెళ్లిపోయిన కోహ్లీ.. రిటర్న్ ఎప్పుడంటే..?

న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియాకు ఘోర పరాజయం ఎదురవ్వడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ లండన్‌కు వెళ్లిపోయాడు. సోమవారం ఉదయమే ముంబై ఎయిర్‌పోర్ట్‌లో లండన్ ఫ్లైట్ ఎక్కాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.ఆదివారం ఇండోర్ వేదికగా మూడో వన్డేలో న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ విధించిన 338 పరుగుల లక్ష్యఛేధనలో భారత్ 296 పరుగులకు ఆలౌటైంది. విరాట్ కోహ్లీ(108 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 124) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ..నితీష్ కుమార్ రెడ్డి(57 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53), హర్షిత్ రాణా(43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. ఈ పరాజయంతో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 1-2తో న్యూజిలాండ్‌కు కోల్పోయింది. భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలవడం ఇదే తొలిసారి.మరో ఐదు నెలల వరకు టీమిండియాకు వన్డే మ్యాచ్‌లు లేకపోవడంతో విరాట్ కోహ్లీ లండన్‌కు వెళ్లిపోయాడు. విరాట్ కోహ్లీ తన ఫ్యామిలీతో లండన్‌లో కాపురం పెట్టిన సంగతి తెలిసిందే. తన ఇద్దరు పిల్లలు వామిక, అకాయ్‌లకు సెలెబ్రిటీ హోదా ఉండకూడదని, మీడియాకు దూరంగా ఉంచాలనే కారణాలతో విరాట్ కోహ్లీ-అనుష్క శర్మలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.ఆస్ట్రేలియా పర్యటనలో తొలి రెండు వన్డేల్లో డకౌట్ అయిన కోహ్లీ.. మూడో వన్డేలో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అక్కడి నుంచి తన ఫామ్‌ను కొనసాగిస్తూ పాత కోహ్లీలా చెలరేగుతున్నాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో రెండు సెంచరీలతో పాటు హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. తాజాగా న్యూజిలాండ్‌తో ముగిసిన సిరీస్‌లో తొలి వన్డేలో 93 పరుగులు.. ఆఖరి మ్యాచ్‌లో 124 పరుగులతో రాణించాడు.టీమిండియాకు మరో ఐదు నెలల పాటు వన్డే మ్యాచ్‌లు లేవు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా జూలై 14న బర్మింగ్ హామ్ వేదికగా భారత్ తొలి వన్డే ఆడనుంది. ప్రస్తుతం టీమిండియా ఫోకస్ అంతా ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మీదే ఉంది. అలాగే జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే మార్చి 26న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుందిఐపీఎల్ కోసం మార్చిలో విరాట్ కోహ్లీ భారత్‌కు తిరిగి రానున్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ మెరుగైన ప్రదర్శన చేసి ఫైనల్‌కు చేరితే ఆ మ్యాచ్‌కు కోహ్లీ హాజరు కావచ్చు.



## బీసీసీఐ ప్లానింగ్‌లో కొత్త కాంట్రాక్టు సిస్టమ్..

### తగ్గనున్న రోహిత్, కోహ్లీ పేమెంట్



ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి కొత్త తరహా కాంట్రాక్టు వ్యవస్థను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. క్రికెటర్లతో కుదుర్చుకునే ఆ ఒప్పందంలో కీలక మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఏ ప్లస్ కేటగిరీని ఎత్తివేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఆ కొత్త తరహా కాంట్రాక్టు మోడల్‌కు ఆమోదం దక్కితే .. టీమిండియా సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు భారీ నష్టం జరిగే అవకాశం ఉన్నది. ఆ ఇద్దరు సీనియర్లను ఇక నుంచి గ్రేడ్ బీ కేటగిరీలో పొందుపరిచే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ వర్గాల ద్వారా తెలుస్తోంది.కొత్త తరహా సెంట్రల్ కాంట్రాక్టు విధానాన్ని అజిత్ అగార్కర్ నేతృత్వంలో రూపొందించినట్లు తెలుస్తోంది. ఏ ప్లస్ కేటగిరీని రద్దు చేయాలని ఆ కమిటీ సూచించినట్లు స్పష్టం అవుతున్నది. ఆ కేటగిరీలో కాంట్రాక్టు కింద ఏడు కోట్లు ఇస్తారు. అయితే కొత్త ప్లాన్‌లో కేవలం మూడు కేటగిరీలను మాత్రమే ఉంచనున్నారు. ఏ, బీ, సీ మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. అయితే ఈ కొత్త మోడల్‌కు బీసీసీఐ ఆమోదం చెబుతుందా లేదా అన్న విషయం తెలిసిందే.ఇక కొత్త మోడల్ వల్ల కోహ్లీ, రోహిత్ పేమెంట్‌లో 57 శాతం కోత ఉండే అవకాశం ఉన్నది. ఈ ఇద్దరూ కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న కారణంగా వాళ్లు ఏ కేటగిరీలో ఉండే అవకాశం లేదని అర్థమవుతోంది. ఆ సీనియర్ క్రికెటర్లు ఇక బీ కేటగిరీలో ఉండనున్నారు.బీ కేటగిరీలో కేవలం మూడు కోట్లు మాత్రమే పేమెంట్ ఇస్తారు. దీని వల్ల వాళ్లు వార్షికంగా నాలుగు కోట్లు కోల్పోనున్నారు.



## సిర్ ముందు హాజరైన క్రికెటర్ మహమ్మద్ షమీ

కోల్‌కతా: భారత క్రికెటర్ మహమ్మద్ షమీ ఇవాళ సిర్ ముందు హాజరయ్యారు. ఎన్నికల సంఘం పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఎన్నికల అధికారుల ఆదేశాల ప్రకారం ఆయన సిర్ ఆఫీసర్ల ముందు ప్రత్యక్షమయ్యారు. దక్షిణ కోల్‌కతాలోని బిక్రంఘర్ ఏరియాలో ఉన్న ఓ స్కూల్‌కు షమీ వెళ్లాడు. షమీ నింపిన ఎన్యుమరేషన్ దరఖాస్తులో కొన్ని ఖాళీలు ఉన్నట్లు ఈసీ అధికారులు గుర్తించారు. దీంతో ఆయనకు సమన్లు జారీ చేశారు. ఆ నోటీసుల ప్రకారం ఇవాళ క్రికెటర్ షమీ ఎన్నికల అధికారుల ముందు హాజరయ్యారు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన షమీ.. కొన్నేళ్ల నుంచి కోల్‌కతాలో ఉంటున్నారు. క్రికెట్ కెరీర్ నిమిత్తం ఆయన తన అడ్రెస్ మార్చుకున్నారు. కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న వార్డు నెంబర్ 93లో షమీ నివాసం ఉన్నది. ఇది రాశ్‌బిహారీ అసెంబ్లీ నియోజకవర్గం కిందకు వస్తుంది. కోచ్ సలహా మేరకు యుక్త వయసులోనే షమీ బెంగాల్‌కు వలస వెళ్లాడు.బెంగాల్ మాజీ రంజీ కెప్టెన్ సంబరన్ బంద్యోపాధ్యాయ శిక్షణలో బెంగాల్ అండర్-22కు షమీ ఆడాడు.బెంగాల్ జట్టు తరపున విజయ్ హజారే ట్రోఫీ ఆడిన షమీ గత హియరింగ్‌కు హాజరుకాలేదు. దీంతో ఆయన ఇవాళ సిర్ అధికారులు ముందు హాజరయ్యారు.

## నా రిటైర్మెంట్‌కు అదే కారణం..
## బ్యాడ్మింటన్‌కు వీడ్కోలు పలికిన సైనా



భారత మహిళల బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ సంచలన ప్రకటన చేశారు. బ్యాడ్మింటన్ ఆటకు వీడ్కోలు పలికారు. మహిళల బ్యాడ్మింటన్‌కు మార్గదర్శిగా నిలిచి ఎన్నో అత్యుత్తమ విజయాలు అందుకున్న సైనా.. తాను ఇక ఆడలేనని ఓ పాడ్‌కాస్ట్ వేదికగా తెలిపారు.'నేను రెండేళ్ల కిందటే ఆడటం ఆపేశాను. ఎంతో ఇష్టంతో నా అంతట నేను ఆటలోకి వచ్చా. ఇప్పుడు నా అంతట నేను నిష్క్రమిస్తున్నా. ఇంకెంతమాత్రం ఆడగలిగే సామర్థ్యం లేనప్పుడు కథ ముగిసినట్లే. ఇది సహజం. నా రిటైర్మెంట్‌ను ప్రకటించడం అంత పెద్ద విషయమని నేను అనుకోలేదు. అందుకే చెప్పలేదు. ఆటకు గుడ్‌బై చెప్పే సమయం ఇదే అని నాకు అనిపించింది. ఎందుకంటే మునుపటిలా నా మోకాళ్లు సహకరించడం లేదు.ఆర్థరైటిస్ వచ్చింది.. కార్టిలేజ్ పూర్తిగా డ్యామేజ్ అయింది. గతంలోలాగా ఎక్కువ సమయం తీవ్రమైన శిక్షణను తట్టుకోలేకపోయాను. అందుకే ఈ నిర్ణయం తప్పనిసరి అయింది. ఇక నేను ఆ స్థాయిలో ఆడలేనని నా తల్లిదండ్రులు, కోచ్‌లకు చెప్పాల్సి వచ్చింది. చాలా కష్టంగా ఉందని చెప్పాను. ఇంతకు ముందు రోజుకు 8 నుంచి 9 గంటలు శిక్షణ తీసుకునేదాన్ని. ఇప్పుడు గంట, రెండు గంటల్లోనే మోకాలు వాపు వచ్చేస్తోంది. అప్పుడు అనిపించింది.. ఇక చాలు. ఇంతకంటే నేను కష్టపడలేను అని. అందుకే ఆటకు గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నాను' అని సైనా చెప్పుకొచ్చింది.

## కుల్దీప్.. అన్నీ మూస్కోని బౌలింగ్ చేయ్: రోహిత్ శర్మ!

సీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కీలక సలహా ఇచ్చాడు. మెగా టోర్నీలో చాలా నిశబ్దంగా కుల్దీప్ యాదవ్ బౌలింగ్ చేయాలని, ప్రతీ బంతికి అప్పీల్ చేస్తానంటే కుదరదన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.కుల్దీప్ యాదవ్ ప్రతీ బంతికి అప్పీల్ చేస్తూ డీఆర్ఎస్ తీసుకోవాలని కెప్టెన్లపై ఒత్తిడి చేస్తాడనే విషయం తెలిసిందే. గతంలో అనేక సందర్భాల్లో కుల్దీప్ యాదవ్ ఒత్తిడిని తట్టుకోలేక డీఆర్ఎస్ తీసుకొని రోహిత్ శర్మ భంగపడ్డాడు. ఈ క్రమంలోనే డీఆర్ఎస్‌ల విషయంలో కుల్దీప్ యాదవ్‌కు ఎమైనా సలహాలు ఇస్తావా? అని రోహిత్‌ను ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలతో నవ్వులు పూయించాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ 'కెప్టెన్ రోహిత్ శర్మ రోడ్ మ్యాప్ షో'లో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ ఇంటర్వ్యూ బుధవారం ప్రసారం కానుంది.అనంతరం డీఆర్ఎస్ నిర్ణయాల విషయంలో కుల్దీప్ యాదవ్ కు ఏమైనా సలహా ఇస్తారా? అని అడిగినప్పుడు.. రోహిత్ శర్మ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. 'కుల్దీప్ యాదవ్‌కు ఇచ్చేంత సలహాలు నా దగ్గర లేవు. గప్‌చుప్‌గా నీ బౌలింగ్ వేసి వెనక్కి వెళ్లు. ప్రతీ బంతికి అప్పీల్ చేయడం కుదరదు'అని బదులిచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో కుల్దీప్ యాదవ్ దారుణంగా విఫలమయ్యాడు. మూడు వన్డేల్లో మూడు వికెట్లు మాత్రమే తీసాడు. అతని వైఫల్యం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ కోసం కుల్దీప్ యాదవ్ సిద్దమవుతున్నాడు. బుధవారం నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఐదు టీ20ల సిరీస్‌కు తెరలేవనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియా ఆడుతున్న ఆఖరి సిరీస్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సిరీస్‌లో రాణించి ఆత్మవిశ్వాసంతో టీ20 ప్రపంచకప్ బరిలోకి దిగాలని కుల్దీప్ యాదవ్ భావిస్తున్నాడు.








# అంచనాలు తలకిందులు.. అవసరమా పుష్ప?




ఈ మధ్య కాలంలో అమెరికాతో పాటు జపాన్‌లో కూడా ఇండియన్ సినిమాలు మంచి వసూళ్లు రాబడుతున్న విషయం తెల్సిందే. అయితే జపనీస్ భాషలో మన సినిమాలను డబ్ చేసి అక్కడ విడుదల చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో బాహుబలితో పాటు ఆర్ఆర్ఆర్, కల్కి మరికొన్ని సినిమాలు జపాన్‌లో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కొన్ని సినిమాలు మరీ దారుణంగా కూడా విఫలం అయ్యాయి అది వేరే విషయం. అయితే పెద్ద హీరోల సినిమాలు జపాన్‌లో మినిమం గ్యారెంటీ అన్నట్లుగా ఓపెనింగ్స్‌ను రాబడుతున్నాయి. జపాన్‌లో ఇప్పటి వరకు అత్యధికంగా బాహుబలి సినిమా రాబట్టినట్లుగా బాక్సాఫీస్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. జపాన్‌లో ఎక్కువ రోజులు సినిమాలు ఆడుతూ మంచి రెవిన్యూ తెచ్చి పెడుతున్నాయి. అందుకే చాలా మంది హీరోలు, ఫిల్మ్ మేకర్స్ తమ సినిమాలను అక్కడ విడుదల చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పుష్ప 2 సినిమాతో జపాన్ కి... ఇండియాలో విడుదలై చాలా కాలం అయిన తర్వాత జపాన్‌లో విడుదల కావడం మనం చూస్తూ ఉన్నాం. ఇతర సినిమాల మాదిరిగానే జపాన్‌లో పుష్ప 2 సినిమా విడుదల అయింది. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పుష్ప 2 సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమా ఎన్నో రికార్డులను సొంతం చేసుకుంది. ఇదే సమయంలో పుష్ప 2 సినిమాను జపాన్‌లో విడుదల చేస్తే తప్పకుండా వర్కౌట్ అవుతుందని, పైగా సినిమాలో జపాన్ ఎపిసోడ్ సైతం ఉండటం కలిసి వస్తుందని అంతా అనుకున్నారు. కానీ మొత్తం రివర్స్ అయింది. అంచనాలు తారుమారు అయ్యాయి. మేకర్స్ అనుకున్నట్లుగా కాకుండా మొత్తం తలకిందులు అయ్యాయి. జపాన్ లో పుష్ప 2 సినిమాను విడుదల చేసి చాలా పెద్ద తప్పు చేశారు అనే విధంగా అక్కడి నెంబర్స్ నమోదు అవుతున్నాయి. ఆర్ఆర్ఆర్, కల్కి సినిమాల ఫస్ట్ డే రెస్పాన్స్... పుష్ప 2 సినిమాకు మొదటి రోజున కేవలం 886 టికెట్లు మాత్రమే అమ్ముడు పోయాయి అని స్థానిక మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. సాధారణంగా విదేశీ భాషల సినిమాలకు అక్కడ ఓపెనింగ్ తక్కువగానే ఉంటుంది. కానీ మరీ ఇంత తక్కువగా ఉండటంను మేకర్స్ జీర్ణించుకోలేక పోతున్నారు. గతంలో విడుదలైన ఆర్ఆర్ఆర్, కల్కి, సాహో సినిమాలు జపాన్‌లో భారీగా మొదటి రోజు టికెట్లు అమ్ముడు పోయాయి. కానీ ఇప్పుడు పుష్ప 2 సినిమాకు మరీ తక్కువ టికెట్లు అమ్ముడు పోవడంతో లాంగ్ రన్‌లో పరిస్థితి ఎలా ఉంటుందో అనే ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇప్పటి వరకు జపాన్ లో విడుదలైన తెలుగు సినిమాల్లో ఏ ఒక్క సినిమా కూడా వెయ్యి లోపు మొదటి రోజు టికెట్లను నమోదు చేయలేదు. కేవలం పుష్ప 2 మాత్రమే వెయ్యి కంటే తక్కువ టికెట్ల నెంబర్ ను నమోదు చేయడం జరిగింది. పుష్ప 2 సినిమాను సరైన సమయంలో విడుదల చేయలేదని కొందరు అంటూ ఉంటే కొందరు మాత్రం సినిమాలో మ్యాటర్ లేదని తేల్చేస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్న పుష్ప 2 జపాన్ సినీ ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా పుష్ప 2 సినిమా లేదేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్న ఈ సమయంలోనే మరికొందరు మాత్రం సినిమా కచ్చితంగా లాంగ్ రన్‌లో నడువబోతుందని అంటున్నారు. వచ్చే వీకెండ్ వరకు జపాన్ లో పుష్ప 2 సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరగడం, తద్వారా సినిమాకు మంచి వసూళ్లు నమోదు కావడం జరగబోతుంది అంటూ అల్లు అర్జున్ అభిమానులు ఇప్పటికీ నమ్మకంగా ఉన్నారు. సినిమాకు జపాన్ లో సరైన ప్రచారం లేక పోవడం వల్లే మొదటి రోజు ఓపెనింగ్ సరిగ్గా పడలేదని, సినిమాకు వచ్చే మౌత్ టాక్, సోషల్ మీడియా టాక్ కారణంగా తప్పకుండా బాక్సాఫీస్ వద్ద అతి పెద్ద సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందనే విశ్వాసంను మేకర్స్ సైతం వ్యక్తం చేస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటించిన ఈ సినిమాలో శ్రీలీల ఐటెం సాంగ్ చేయడం జరిగింది. దేవి శ్రీ ప్రసాద్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాంటి సినిమాను జపాన్ లో విడుదల చేసి పరువు పోగొట్టుకోవడం ఎంత వరకు కరెక్ట్ అంటూ కొందరు అల్లు ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.



# శ్రీలీల కెరీర్ లో తప్పెక్కడ జరుగుతోంది?


: తెలుగు అమ్మాయి శ్రీలీల ట్యాలెంట్ తో ఇప్పటికే స్టార్ హీరోయిన్ గా బిజీ అవ్వాలి. కానీ అమ్మడికి నటిగా మాత్రం ఇంకా దక్కాల్సిన గుర్తింపు ఇంకా దక్కలేదు. చెప్పుకోవడానికి 17 సినిమాల్లో నటించిన నటే అయినా? పేరు..గుర్తింపు మాత్రం అంతంగా మాత్రంగానే దక్కాయి అన్నది కాదనలేని నిజం. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన అమ్మడు'కిస్' చిత్రంతో కన్నడలో హీరోయిన్ గా లాంచ్ అయింది. అటుపై 'పెళ్లి సందడి' తో తెలుగులోనూ ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతోనే శ్రీలీల ట్యాలెంట్ బయట పడింది. నటనతో పాటు మంచి డాన్సర్ కూడా కావడంతో వెలుగులోకి వచ్చింది. ం్రీబనీ ఖీవజీట - సంక్రాంతి చిత్రాలు.. ఇప్పుడే అసలు పరీక్ష.. నటిగా మంచి భవిష్యత్ ఉంటుందని విశ్లేషకులు అంచనా వేసారు. పైగా తెలుగులో ఇంతటి ప్రతిభావంతురాలు ఈ మధ్య కాలంలో ఎవరూ రాలేదనే ఇమేజ్ కూడా శ్రీలీలపై పడింది. కానీ టాలీవుడ్ లో శ్రీలీల సినిమాలు చేసిన విధానం చూస్తే? వాటిలో గుర్తింపునిచ్చే పాత్రలు మూడు నాలుగు సినిమాలకే పరిమితమైనట్లు కనిపిస్తోంది. ప్రత్యేకించి బాలయ్య హీరోగా నటించిన 'భగవంత్ కేసరి'లో శ్రీలీల కీలక పాత్ర పోషించింది. ఈ సినిమాలో శ్రీలీల పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత మరో మూడు నాలుగు సినిమాల్లో నటించిన పాత్రలకు మంచి పేరొచ్చింది. టాలీవుడ్ పరంగా చూస్తే ఓ ఎనిమిది..తొమ్మిది సినిమాలు ఇప్పటికే చేసింది. మరి వీటి ద్వారా శ్రీలీల సాధించింది ఏంటి? అంటే పెద్దగా ఆశించిన ఫలితాలైతే



కనిపించలేదు. అయితే ఈ విషయాన్ని శ్రీలీల చాలా ఆలస్యంగా గమనించింది. తన కెరీర్ లో తప్పు ఎక్కడ జరుగుతుందో ఇప్పుడిప్పుడే గ్రహిస్తోంది. ఈ క్రమంలోనే తెలుగులో వచ్చిన అవకాశాలు కాదని హిందీ సహా ఇతర పరిశ్రమల్లో బిజీ అయ్యే ప్రయత్నాలు చేస్తోంది. తెలుగు సినిమాల్లో కంటున్యూ అయితే పూర్తి ఐటం పాటలకే పరిమితం అవ్వాల్సి వస్తుందని, గ్లామర్ బ్యూటీగానే పరిశ్రమ గుర్తు పెట్టుకునే ప్రమాదం ఉందని గ్రహించి ఇతర భాషల్లో తనని తాను ప్రూవ్ చేసుకునే ప్రయత్నం చేస్తోంది. దీంతో కెరీర్ పరంగా గ్యాప్ వచ్చినా? పర్వాలేదు గానీ మంచి పాత్రలు మాత్రమే చేయాలని మైండ్ లో బలంగా ఫిక్స్ అయింది. ఆ కారణంగా తెలుగులో వచ్చిన కొన్ని అవకాశాలు కూడా కాదనుకుంది. తాజాగా శ్రీలీల ఫాలోవర్స్ , అభిమానులు కూడా మంచి సినిమాలు మాత్రమే చేయండని విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీలీల నుంచి 'ఊ అంటావా మావ' లాంటి పాటలకంటే ఆమెలో గొప్ప పెర్ఫార్మర్ ని మాత్రమే అభిమానులు కూడా చూడాలనుకుంటున్నారు అన్నది క్లియర్ గా అర్దమవుతుంది.


# బాక్సాఫీస్ వద్ద 'మెగా' విధ్వంసం.. మొదటి వారం లెక్క ఇది!

సంక్రాంతి రేసులో ఎప్పుడూ పెద్ద సినిమాల మధ్య గట్టి పోటీ ఉంటుంది. కానీ ఈసారి మెగాస్టార్ చిరంజీవి విక్టరీ వెంకటేష్ కలిసి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' (ఓూఉ) బాక్సాఫీస్ వద్ద తన ఆధిపత్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. పండగ సినిమాలంటే కేవలం హడావుడి మాత్రమే కాదు, లాంగ్ రన్‌లో నిలబడగలిగే స్టామినా కూడా ఉండాలని ఈ సినిమా నిరూపించింది. అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్టైన్మెంట్ ఈ సినిమాను విజేతగా నిలిపిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా చిరంజీవి, వెంకటేష్ కాంబినేషన్ ఈ సినిమాకు ప్రధాన బలం. వీరిద్దరిని ఒకే ఫ్రేమ్ లో చూడటం ఫ్యాన్స్ కు ఒక ఐ ఫీస్ట్ లా మారింది. వింటేజ్ లుక్‌లో చిరంజీవి గ్రేస్, వెంకటేష్ కామెడీ టైమింగ్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో కీలక పాత్ర పోషించాయి. ట్రీట్మెంట్ కొత్తగా ఉండటం సంక్రాంతి సెంటిమెంట్ వర్కౌట్ అవ్వడంతో కలెక్షన్ల వర్షం కురుస్తోంది. ఇక అసలు విషయానికి వస్తే, మేకర్స్ ఈ రోజు అధికారికంగా విడుదల చేసిన పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా మొదటి వారంలోనే ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 292 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ప్రకటించారు. కేవలం ఏడు రోజుల్లోనే దాదాపు 300 కోట్ల మార్క్ కు చేరువలో రావడం అంటే సాధారణ విషయం కాదు. ఈ నంబర్ చూస్తుంటే సంక్రాంతి విన్నర్ ఎవరు అనే విషయంలో ఇక ఎలాంటి సందేహాలు అవసరం లేదనిపిస్తోంది. ఈ కలెక్షన్లలో మాస్ సెంటర్స్ వాటా ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అనిల్ రావిపూడి సినిమాలకు ఫ్యామిలీ ఆడియన్స్ నుండి వచ్చే ఆదరణ ఈ సినిమాకు కూడా ప్లస్ అయ్యింది. మిగిలిన సినిమాలతో పోలిస్తే ఓూఉ కి థియేటర్ల సంఖ్య ఆక్యుపెన్సీ రేట్ నిలకడగా ఉండటం వల్లే ఈ భారీ ఫిగర్ సాధ్యమైంది. ముఖ్యంగా పండగ సెలవులు సినిమాకు బాగా కలిసొచ్చాయి. షైన్ స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మాణ విలువలు సినిమా రేంజ్ ను పెంచాయి. భీమ్స్ సిసిరోలియో అందించిన మాస్ బీట్స్ థియేటర్లలో రెస్పాన్స్ తెప్పించాయి. పోస్టర్ లో 'మెగా సంక్రాంతి బ్లాక్ బస్టర్' అని వేయడం చూస్తుంటే మేకర్స్ కాన్ఫిడెన్స్ ఏ రేంజ్ లో ఉందో అర్థమవుతోంది. ఏదేమైనా మొదటి వారంలోనే 292 కోట్లు రాబట్టిన ఈ సినిమా, లాంగ్ రన్ లో ఎక్కడి వరకు వెళ్తుందో చూడాలి. సెలవులు అయిపోయాయి. ఇక సోమవారం నుండి అసలైన పరీక్ష మొదలవుతుంది. ఈ ఫ్లో ఇలాగే కొనసాగితే 350 కోట్ల మార్క్ ను టచ్ చేయడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. మొత్తానికి బాక్సాఫీస్ వద్ద చిరు వెంకీల మ్యాజిక్ గట్టిగానే పనిచేసింది.



# వాళ్ల టార్గెట్ తో పెద్ది.. ఏం చేస్తాడో..?

బుచ్చి బాబు డైరెక్షన్ లో రాం చరణ్ లీడ్ రోల్ లో వస్తున్న పెద్ది సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ షాట్ తోనే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇక రెహమాన్ సంగీత సారధ్యంలో చికిరి పాటతోనే మూవీపై మరింత బజ్ పెరిగింది. చరణ్, జాన్వి జోడీ కూడా సినిమాకు హైలెట్ అయ్యేలా ఉంది. పెద్ది సినిమాలో చరణ్ మాస్ లుక్స్ మెగా ఫ్యాన్స్ ని ఖుషి చేస్తున్నాయి. ఐతే ఇప్పటికే పెద్ది సినిమా మార్చి 27న రిలీజ్ లాక్ చేసుకుంది. పాన్ ఇండియా లెవెల్ లో పెద్ది సంచలనంగా మారబోతుందనే హింట్స్ ఇప్పటికే ఆ సినిమా ప్రమోషన కంటెంట్ తో వచ్చేశాయి. ఐతే పెద్ది రిలీజ్ కు 10 రోజుల ముందు భారీ సినిమాలు రెండు రిలీజ్ అవుతున్నాయి. అందులో ఆల్రెడీ సెన్సేషనల్ హిట్ అయిన దురంధర్ సీక్వెల్ ఒకటి ఉండగా కె.జి.ఎఫ్ స్టార్ యష్ చేస్తున్న టాక్సిక్ సినిమా కూడా ఉంది. దురంధర్ బ్లాక్ బస్టర్ కాబట్టి పార్ట్ 2 మీద కూడా నెక్స్ట్ లెవెల్.. రణ్ వీర్ సింగ్ లీడ్ రోల్ లో



నటించిన దురంధర్ సినిమా పార్ట్ 2 మార్చి 17న లాక్ చేశారు. ఈ సీక్వెల్ మీద బీ టౌన్ ఆడియన్స్ లో భారీ హైప్ ఉంది. దురంధర్ బ్లాక్ బస్టర్ కాబట్టి పార్ట్ 2 మీద కూడా నెక్స్ట్ లెవెల్ అంచనాలు ఉన్నాయి. ఇక యష్ టాక్సిక్ కూడా జస్ట్ టీజర్ తోనే బ్లాస్ట్ అనిపించారు. గీతూ మోహన్ దాస్ ఈ సినిమాను ఎంత డ్యాషింగ్ గా తీస్తున్నారు అన్నది ఆ టీజర్ తోనే అర్థమైంది. ఐతే ఈ రెండు సినిమాలు పెద్ది రిలీజ్ కు వారం ముందే రావడం తో ఈ రెండిటిలో ఏ సినిమా అంచనాలను అందుకున్నా నెక్స్ట్ వీక్ వస్తున్న పెద్ది మీద ఎఫెక్ట్ చూపించే ఛాన్స్ ఉంది. అందుకే బుచ్చి బాబు పెద్ది విషయంలో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా ప్లానింగ్ చేస్తున్నాడు. పెద్ది సినిమాలో కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ కూడా ఒక ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నారు. ఆయన ఈ సినిమాలో నటించడం వల్ల సినిమాకు స్పెషల్ క్రేజ్ ఏర్పడింది. పెద్ది తో పాటు నాని ది ప్యారడైజ్ సినిమా..ఎద్ది తో పాటు నాని ది ప్యారడైజ్ సినిమా కూడా మార్చి 26న రిలీజ్ అనుకున్నారు. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా ముందు మార్చి రిలీజ్ అనుకున్నా ఇప్పుడు సమ్మర్ కి షిఫ్ట్ చేసినట్టు తెలుస్తుంది. మరి పెద్ది సోలోగానే వస్తున్నా ముందు రిలీజ్ ప్లాన్ చేసిన యష్ టాక్సిక్, దురంధర్ 2 సినిమాలతో ఎలాంటి ఫైట్ అందిస్తుందో చూడాలి.తర్వాత రామ్ చరణ్ చేసిన ఆచార్య, గేమ్ ఛేంజర్ రెండు సినిమాలు నిరాశపరిచాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**